1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

మంగళవారం | జనవరి 21, 2025 | www.navatelangana.com

బీఆర్ఎస్ రైతు మహా ధర్నా వాయిదా

నవతెలంగాణ-క్లాక్‌టవర్

మంగళవారం నల్గొండలో బీఆర్ఎస్ చేపట్టాల్సిన మహా ధర్నా వాయిదా పడింది. పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో పార్టీ నేతలు హైకోర్టుని ఆశ్రయించారు. పోలీసుల అనుమతి విషయంలో ఇప్పుడే జోక్యం చేసుకోలేమని చెప్పిన హైకోర్టు విచారణ ఈనెల 27కి వాయిదా వేసింది పార్కింగ్, ట్రాఫిక్ సమస్యల నేపథ్యంలో అనుమతి ఇవ్వలేదని పోలీసులు తెలిపారు. ఈనెల 26 తర్వాత రద్దీ ప్రాంతంలో కాకుండా అనువైన ప్రాంతంలో సభ నిర్వహించుకునేందుకు అభ్యంతరం లేదని తెలిపారు.



శభాష్.. ఇలా త్రిపాఠి

అధికారి అంటే ఆమెనే..!

- ఉదయం తనిఖీలు... మధ్యాహ్నం సమావేశాలు
- విద్య, వైద్యం పై ప్రత్యేక దృష్టి
- సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణ
- రోజంతా పరిపాలనపైన కసరత్తు

నవతెలంగాణ-మిర్యాలగూడ

జిల్లాకు ఎంతోమంది కలెక్టర్లు వచ్చారు...పోయారు...కొందరు మాత్రమే గుర్తు ఉండేలా పనిచేశారు. కానీ ఇప్పుడు ఉన్న జిల్లా కలెక్టర్ ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను తెలుసుకొని పరిష్కరించేందుకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ.. ప్రభుత్వ పథకాలు అమలులో అలసత్వం చేయకుండా కిందిస్థాయి అధికారులకు సూచనలు చేస్తూ సక్రమంగా అమలు అయ్యేలా చూస్తున్నారు. పనితీరులో కింది స్థాయి సిబ్బందికి హడలెత్తిస్తున్నారు. అధికారి అంటేనే ఇలా ఉండాలని ప్రజలు మెచ్చుకునేలా పనిచేస్తున్నారు. తన అధికారాన్ని పేద ప్రజలకు ఉపయోగపడేలా తన పరిపాలన సాగిస్తున్నారు. ముఖ్యంగా పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్న విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి ఆ సేవలు మెరుగుపడేలా తమ వంతు కృషి చేస్తున్నారు. విధుల్లో చేరిన నాలుగు నెలల కాలంలోనే జిల్లాలోనే తనదైన ముద్ర వేసుకున్నారు. ఎవరినైనా జిల్లా కలెక్టర్ ఎవరు అని అడిగితే టక్కును గుర్తుకొచ్చే పేరు ఆమెది. ఆమె ఎవరో కాదు మన నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

రోజంతా...ప్రజల కోసమే..

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రోజంతా విధులు...కుటుంబంతో గడుపుతున్నారు. రోజుకు 18 గంటలు పని చేస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు విధి నిర్వహణలో నిమగ్నమౌతున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జిల్లా లో ఆకస్మిక తనిఖీలు చేస్తూ, సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు కార్యాలయంలో అందుబాటులో ఉంటూ ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ... ప్రభుత్వ పథకాల అమలుపై పర్యవేక్షిస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, పథకాలు అమలుపై ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నారు. ఎక్కువ సమయం ప్రజల కోసం పని చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. ఇంటి నుంచి తెచ్చుకున్న భోజనమే చేస్తారు. ఈ విషయంలో ఎవరికి ఇబ్బందులు పెట్టరు.

సంచలన నిర్ణయం.. అందులోనూ మానవతా దృక్పథం

ఉమ్మడి నల్గొండ జిల్లాలో 199 మంది పంచాయతీ కార్యదర్శులు శిక్షణ సమయంలో విధులకు డుమ్మా కొట్టగా నల్గొండ జిల్లాలో 99 మంది పంచాయతీ కార్యదర్శులు ఈ జాబితాలో ఉన్నారు. సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలో వందమంది ఉండగా అక్కడ జిల్లా కలెక్టర్లు విధులకు హాజరుకాని పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు ఇచ్చి వదిలేశారు. తిరిగి వారికి అదే గ్రామాలకు బాధ్యతలు అప్పగించారు. కానీ నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లాలోని 99 మంది పంచాయతీ కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకున్నారు. వారి సర్వీస్ ను బ్రేక్ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. అందులోనూ మానవతా దృక్పథం చూపించారు. ఉన్నతాధికారుల నుంచి అనుమతి తీసుకోకుండా అధికారికంగా సెలవు పెట్టకుండా విధులకు హాజరైన 99 మంది పంచాయతీ కార్యదర్శుల విషయంలో నిబంధన ప్రకారం అయితే సస్పెండ్ చేయాలి. కానీ మానవతా దృక్పథంతో వ్యవహరించి వారు గైహాజరైన కాలానికి మాత్రమే సర్వీస్ బ్రేక్ చేశారు. వారి కుటుంబాలు ఇబ్బందులు పడొద్దు అనే ఉద్దేశంతో వారికి మళ్లీ పోస్టింగ్ ఇచ్చారు. ఇలా పంచాయతీ కార్యదర్శులు వీధుల్లోకి తీసుకోవడం వల్ల వారికి నష్టమేమీ ఉండదని స్పష్టంచేశారు.

విద్య, వైద్యం పైనే ప్రత్యేక దృష్టి

జిల్లా బాధ్యతలు చేపట్టినాటి నుండి జిల్లా కలెక్టర్ ఈ



రాత్రి పార్టీ ప్రధానంగా విద్య వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించారు. పేద విద్యార్థులు అత్యధికంగా చదువుకునే ప్రభుత్వ పాఠశాలలు హాస్టల్లో గురుకులాలలో నాణ్యమైన భోజనంతోపాటు విద్యాబోధన అందించాలని నిత్య పర్యవేక్షిస్తున్నారు. విధుల పట్ల ఉపాధ్యాయులు, వార్డెన్లు నిర్లక్ష్యం వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూనే వారిని గాడిలో పెట్టే పని చేస్తున్నారు. దీనితో ప్రభుత్వ విద్యా రంగంలో అనేక మార్పులు వచ్చాయి. అదేవిధంగా పేదలు వైద్యం పొందే ప్రభుత్వ ఆసుపత్రులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి మెరుగైన వైద్య సేవలు అందే విధంగా చూస్తున్నారు. ఆదివారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులను గ్రామాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు చేస్తున్నారు. విధుల పట్ల అలసత్వం వహించే అధికారులపై కఠిన చర్యలు



తీసుకుంటున్నారు. దీంతో విద్యా వైద్య రంగాలలో పనిచేసే ఉద్యోగులు అధికారులు హడలెత్తిపోతున్నారు. వీరి పనుల్లో మార్పులు కనిపిస్తున్నాయి.

కుల గణనలో ప్రథమం

ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా జిల్లా అధికారులతో టీం వర్క్‌గా పని చేయడంలో కలెక్టర్ ముందుంటున్నారు. ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కులగనున సర్వే ముందుగా పూర్తి చేయించి నల్గొండ జిల్లాను మొదటి స్థానంలో నిలిపారు అంతేకాదు ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ కూడా అన్ని జిల్లాల కంటే ముందుగానే పూర్తి చేయడంలో ముందుండి సఫలీకృతమయ్యారు. అంతేకాకుండా ఆమె వీధులో చేరిన కొత్తలో జిల్లాలో తరలింపు కొనుగోలు ప్రారంభమవడంతో ప్రతిరోజు కొనుగోలు కేంద్రం సందర్శిస్తూ ధాన్యం కొనుగోలు సజావుగా జరిగేలా చేశారు. సుమారు 45 రోజులపాటు దాన్యం కొనుగోలు పై దృష్టి సారించి పని చేశారు. అంతేకాదు మిల్లర్లు బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వబోమని ముందుకేసి కొనుగోలు ఆపేయడంతో వారిని ఒప్పించి కొనుగోలు చేయించడంలో నల్గొండ జిల్లాను ముందు వరుసలో నిలబెట్టారు. ఆ తర్వాతే రాష్ట్రంలోని మిగతా జిల్లాల్లో ధాన్యం కొనుగోలు పురాణం అయ్యాయి.

మార్పు రాకపోతే చర్యలు తప్పవు

ప్రభుత్వ అధికారులు అంటే ప్రజా సేవకులుగా ఉండాలన్న స్ఫూర్తితో తాను పనిచేస్తున్నానని అధికారులు కూడా అదే విధంగా పనిచేయాలని నిత్యం సమావేశాల్లో చెబుతుంటారు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు కూడా చేశారు. ఇటీవల ఓ జిల్లా అధికారి విషయంలో ఎంత చెప్పినా అతను పద్ధతిలో మార్పు రాకపోవడంతో అతనిపై బదిలీ వేటు వేశారు. తాజాగా గుర్రంపోడు మండలంలో 8 మంది వైద్య సిబ్బందిపై విధులలో నిర్లక్ష్యం చేస్తున్నారని కారణంతో చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా గురువారం 99 మంది గ్రామపంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకున్నారు.



పోరాటాల సూర్యుడు... కల్లూరి యాదగిరి అస్తమయం

- సీపీఐ(ఎం) అగ్ర నాయకుల శ్రద్ధాంజలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం నివాళులు
- ఎల్లారెడ్డిగూడెంలో ముగిసిన అంత్యక్రియలు



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నమ్మిన సిద్ధాంతాన్ని మొక్కవోని దీక్షతో కొనసాగిస్తూ మండలంలో పరిశ్రమల అభివృద్ధికి పాటుపడుతూ, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, 12వ పోలీస్ బెటాలియన్ అభివృద్ధికి తోడ్పడి ఎల్లారెడ్డిగూడెం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దిన సీపీఐ(ఎం) నేత తాజా మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు కల్లూరి యాదగిరి ఆదివారం రాత్రి హైదరాబాదులోని ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. మూడు రోజుల క్రితం బాత్ రూంలో జారిపడిన ఆయన అపస్మారస్థితికి చేరుకున్నారు. మూడు రోజులపాటు వెంటిలేటర్ పై పోరాడి తుది శ్వాస విడిచారు. సీపీఐ(ఎం) నేతగా 40 ఏండ్లుగా అకుంట దీక్షతో ప్రజలకు సేవలు అందించిన కల్లూరి యాదగిరి హఠాత్ మరణం పార్టీకి ఆ గ్రామానికి దిగ్భ్రాంతిని కలిగించింది .ఎల్లారెడ్డిగూడెంలో ఆయన ప్రజాప్రతినిధిగా పేద ప్రజలకు భూములు పంచారు. బ్రాహ్మణ వెల్లంముల ఎత్తిపోతల పథకంలో, యూనివర్సిటీ నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు తగిన నష్టపరిహారం ఇప్పించడానికి అనేక ఉద్యమాలు చేశారు. ప్రజా ఉద్యమాలు చేసే క్రమంలో పాలకవర్గాలు కేసులు పెట్టి జైల్లో పెట్టిన మొక్కవోని దీక్షతో కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన ఘనత ఆయనది.



మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం నివాళులు

మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి మరణ వార్త తెలుసుకున్న రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమా ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సోమవారం ఉదయం ఎల్లారెడ్డిగూడెం గ్రామంలోని ఆయన ఇంటిలో కల్లూరి యాదగిరి భౌతికకాయంపై పూల మాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే కల్లూరి యాదగిరి మరణం కలిగించిందన్నారు.

సీపీఐ(ఎం) అగ్ర నాయకుల శ్రద్ధాంజలి

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి మరణం పార్టీని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆ పార్టీ జిల్లా నాయకత్వం సోమవారం ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి తరలి వచ్చింది. కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లాపార్టీ జిల్లా కార్యదర్శులు తుమ్మల వీరారెడ్డి, ఎండి .జహంగీర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, కందాల ప్రమీల, ప్రభావతి, బండా శ్రీశైలం, మాటూరు బాలరాజు, జల్లెల్ల పెంటయ్య, చిన్నపాక లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు, మేక్ అశోక్ రెడ్డి,నర్సిరెడ్డి, మహ్మద్ సలీం, దండంపల్లి సత్తయ్య, మహేష్, జిట్ట నగేష్, పెంజర్ల సైదులు, బొజ్జ చిన్న వెంకులు , శంకరయ్య , ఐలూ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల శంకరయ్య శ్రద్ధాంజలి ఘటించారు. అదేవిధంగా మాజీ ఎంపీపీలు రేగట్టే మల్లికార్జున్ రెడ్డి , సూది రెడ్డి నరేందర్ రెడ్డి, బత్తుల ఊషయ్య, వడ్డే భూపాల్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, అయితరాజు యాదయ్య, పుల్లంల ముత్తయ్య, చెరుకు పెద్దలు, చింతపల్లి బయన్న, కుమ్మరి శంకర్, దండు రవి,కోప్పు శ్రావణ్ కుమార్ , జాల యాదమ్మ, కంఠ్లమహేశ్వర్, రెడ్డిపల్లి శంకర్ రఘు, భగవంతు రెడ్డి, సత్యం, కట్ట రామచంద్రం, అర్థం శ్రీను, శంకర్, నాగరాజు, ఆమనగంటి ఐలయ్యనివాళులర్పించారు.

జూలకంటి రంగారెడ్డి నంద్యాల నరసింహారెడ్డి సంతాపం

రైతు సంఘం అఖిలభారత మహాసభల్లో ఉన్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, నల్లగొండ మాజీ శాసనసభ్యులు నంద్యాల నరసింహారెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, యాదగిరికి సంతాపం ప్రకటించారు.

ప్రజా సమస్యలపై పోరాటమే కల్లూరి యాదగిరికి ఘనమైన నివాళులు

చెరుపల్లి సీతారాములు సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు

నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేసిన కల్లూరి యాదగిరికి అంకితభావంతో పనిచేయడమే సీపీఐ(ఎం) శ్రేణులు కల్లూరు యాదగిరికి అర్పించే ఘనమైన జోహార్లని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశములు అన్నారు. ఎల్లారెడ్డిగూడెంలో జరిగిన సంతాప సభలో వారు మాట్లాడుతూ నార్కట్ పల్లి మాజీ వైస్ ఎంపీపీ కల్లూరు యాదగిరి ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. కామ్రేడ్ కల్లూరి యాదగిరి పార్టీల కతీతంగా పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేశారని చెప్పారు. ఆయన ప్రజా సమస్యలపై పోరాడే క్రమంలోనే సర్పంచుగా రెండుసార్లు ఎంపీటీసీగా వైస్ ఎంపీపీగా ఎన్నికయ్యారని చెప్పారు. పార్టీలకతీతంగా ప్రజలకు సేవ చేశారని, ఆయన సేవలను కోనియాడారు. ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు పని చేశారని గుర్తు చేశారు. ఆయన మరణం కమ్యూనిస్టు పార్టీకే కాకుండా ఎల్లారెడ్డిగూడెం ప్రజానీకానికి తీరని లోటుని అన్నారు. ఆ కుటుంబానికి ప్రజలంతా అండగా ఉండాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడమే ఆయనకు మనం అర్పించే నిజమైన జోహార్లని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రజలంతా ఐక్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు.

అంతిమయాత్రలో కదిలిన వందలాదిమంది..

సీపీఐ(ఎం) పోరాటాల వీరుడు ఆదర్శ నాయకుడు కల్లూరి యాదగిరి ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో సోమవారం జరిగిన అంతిమయాత్రలో పార్టీలకతీతంగా వందలాది మంది పాల్గొన్నారు. అంతిమయాత్రలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, నకరికల్ శాసనసభ్యులు వేముల వీరేశం, ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నల్లగొండ యాదాద్రి జిల్లా కార్యదర్శిలు తుమ్మల వీరారెడ్డి, మహమ్మద్ జహంగీర్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య





నవతెలంగాణ -చింతపల్లి

జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నారీ ఐలయ్య కోరారు. సోమవారం మండల కేంద్రంలో మాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలలో గత మూడేండ్లలో ప్రజా సమస్యలపై చేసిన పోరాటాలను, సాధించిన విజయాలను చర్చించి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం చేయవలసిన పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. 25న నిర్వహించే బహిరంగ సభకు రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరు అవుతారని తెలిపారు. మహాసభలకు పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్ బీవీ రాఘవులు, విజయ రాఘవన్ ,పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం 25న జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనందు మండల కార్యదర్శి , ఉడు గుండ్ల రాములు మండల కమిటీ సభ్యులు పోలే యాదయ్య అమృతాచారి ఎండి సర్దార్ పెద్దయ్య ఎల్లంకి సైదులు ఎండి జావిద్ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించే భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో ఆ పార్టీ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) ప్రజా సమస్యల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల సమస్యలు భూమిలేని నిరుపేదల సమస్యలు కార్మిక హక్కులు కార్మిక చట్టాల రక్షణకై ఉద్యమాలు కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శిలు సాగర్ల మల్లేష్, ఏర్పుల యాదయ్య వేముల లింగస్వామి ,ఎస్ రామలింగా చారి, ఊరు పక్క వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈనెల 25 నుండి 28 వరకు నిర్వహించనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి పెంజర్ల సైదులు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మహాసభలకు సంబంధించిన పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.మహాసభలలో భాగంగా 25న నిర్వహించే బహిరంగ సభకు ప్రజలు, కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మురారి మోహన్, చిలుముల రామస్వామి, ఇటికాల సురేందర్, జాల రమేష్, కట్ట బక్కయ్య, చిలుకూరు సైదులు, జాల ఆంజనేయులు పాల్గొన్నారు

అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాల అమలు పై సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవారికి లబ్ధి పొందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 21వ తేదీ నుండి గ్రామసభలు నిర్వహించి అర్హులైన వారిని గుర్తించాలన్నారు పేదలకు అన్యాయం జరగకుండా చూడాలన్నారు. 25వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారులను గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపికపై సమావేశం

నవతెలంగాణ-మర్రిగూడ

ప్రభుత్వ పథకాలైన రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డుల మంజూరు లబ్ధిదారుల ఎంపికపై సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, ఎంపీడీవో జెసి మున్నయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. నేటి నుండి 24 తేదీ వరకు మండలంలోని ఆయా గ్రామాలలో నిర్దేశించిన తేదీల ప్రకారం గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ టోర్నమెంట్‌లో ఉత్తమ ప్రతిభ

నవతెలంగాణ-నకిరేకల్



కరీంనగర్లో ఈనెల 18 నుండి 20 వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ టోర్నమెంట్‌లో నకిరేకల్ విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పట్టణంలోని ఏవీఎం పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న చెందిన జటావత్ కృష్ణుడు ఉత్తమ ప్రతిభ కనబరచడం పట్ల పాఠశాల యాజమాన్యం విద్యార్థిని అభినందించింది. అభినందించిన వారిలో ఏవిఎం విద్యాసంస్థల అధినేత కందాల పాపిరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ కందాల స్వప్న రెడ్డి, అడ్మినిస్ట్రేటర్ కందాల శ్రీకాంత్ రెడ్డి, జితేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

రైతు మహా ధర్నాకు అనుమతి నిరాకరణపై మాజీ ఎమ్మెల్యే ఫైర్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నల్లగొండ క్లాక్‌టవర్ సెంటర్‌లో మంగళవారం నిర్వహించ తలపెట్టిన రైతు మహా ధర్నాకు కాంగ్రెస్ సర్కార్ అనుమతి నిరాకరణ పై మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఫైర్ అయ్యారు. సోమవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణలో అప్రకటిత ఎమర్జెన్సీ పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినాక ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయడంలేదన్నారు. పరిపాలన చేయడం చేతకాక ప్రతిపక్షాలు నిరసనలు వ్యక్తం చేస్తామంటే అనుమతి నిరాకరిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల పక్షాన పని చేయడం పార్టీల హక్కు అని కానీ బీఆర్ఎస్ ఏ కార్యక్రమాన్ని తీసుకున్న ప్రభుత్వం అడ్డుకుంటుందన్నారు. కేటీఆర్ అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత భయమని రైతుల పక్షాన పోరాడుతున్నందుకు ఎందుకు ఇన్ని ఆంక్షలు పెడుతున్నారని ప్రజా పాలనలో ప్రతిపక్షాలకు నిరసన తెలిపే హక్కు లేదా అని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గీత కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో విఫలం

- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొండా వెంకన్న ,చౌగోని సీతారాములు

నవ తెలంగాణ -క్లాక్ టవర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన రాష్ట్రంలో కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కొండా వెంకన్న, చౌగోని సీతారాములు అన్నారు. కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ ఎదుటఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పామనగుండ్ల అచ్చాలు అధ్యక్షతన నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడారు. జిల్లాలో 20వేలకు పైగా గీత కార్మికులు వృత్తి చేస్తున్నారని ఈ వృత్తి చేస్తున్న క్రమంలో ఈ సంవత్సర కాలంలో జిల్లాలో రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా 80 మందికి పైగా వృత్తిలో ప్రమాదానికి గురయ్యారని వారందరికీ ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. సేఫ్టీ మోకులను అందించాలని, వృత్తి చేస్తున్న ప్రతి గీత కార్మికుడికి ఉచితంగా మోటార్ సైకిల్ ఇవ్వాలని. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం గీత



కార్మికుల పెన్షన్ రూ.4000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఉప్పల గోపాలు, వేములకొండ పుల్లయ్య, కొప్పు అంజయ్య, రాచకొండ వెంకట్, మక్తాల లింగస్వామి, జెరిపోతుల ధనంజయ్, కాసాని సత్తయ్య ,వీరయ్య, శంకర్ లక్ష్మయ్య, గీత కార్మికులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE FAMILY COURT JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR

F.C.O.P.No.1184 of 2024

BETWEEN:

Kattaguri Ramadas .....Petitioner

AND

Kattaguri Mamatha @Padmavathi .....Respondnet

To,
Kattaguri Mamata @ Padmavathi, W/o.Kattaguri Ramadas, D/o. Late Bongu Lingaiah C/o.Bongu Narsimhaswamy Goud, Aged about 45 years, Occ: Housewife, R/o.Veliminedu Village, Chityala Mandal, Nalgonda District-508114 (Respondent)

NOTICE

Please take notice that the above said petition filed by the Petitioner against the Respondent for Divorce. The case is posted for your appearance on 06-02-2025. Please do appear before this Hon'ble Family Court Judge, Ranga Reddy District at L.B.Nagar on 06-02-2025 at 10:30 am in person or through counsel, failing which the matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)

Sd/-

PEEKA RAMAKRISHNA

Advocate

Office: H.No.9-5/1, F.No.102, Sri Rama Complex, Sriramnagar Colony, Peerzadiguda, Medipally, Hyderabad -98

Cell No. 9912317626/9110723246

నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్



గత నెలలో డిసెంబర్ 23న రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములుపై పైశాచికంగా దాడి చేసి విద్యార్థికి ఇతరులకు ప్రధా నోపాధ్యాయులచే కాళ్ళు మొక్కించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీటీఫ్ ఆత్మకూరు ఎస్ మండల అధ్యక్షులు బొల్లెద్దు వెంకన్న అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుమ్మల పెన్‌పహాడ్ లో ప్రజలు ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఇలాంటి సంఘటనలు పాఠశాలలో జరుగటం శోచనీయమని గురు-శిష్య బంధానికి ఫాసిస్ట్ శక్తులు మసిపూసి మారేడు కాయ చేశారాని అలాంటి దుష్ట శక్తులను, అల్లరి మూకాలను పాఠశాలలోకి ప్రవేశించ కుండ చట్టం చేయాలని, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.వెంకన్న, శ్యామ్ కుమార్, నరేందర్ రెడ్డి, శ్రీ లక్ష్మీ, గోపిరెడ్డి, ప్రశంస, పరమేష్ ,శ్రీనివాస్, పాల్గొన్నారు.

ఆధార్‌కార్డులలో మార్పులుచేర్పులకు అవకాశమివ్వాలని వినతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ముఖ్య ప్రామాణికంగా తీసుకుంటున్న ఆధార్ కార్డులలో ఉన్న తప్పొప్పులకు అవకాశం కల్పించాలని డీసీసీ మాజీఉపాధ్యక్షుడు మన్సూర్‌అలీ సోమవారం ఆర్డిఓ శ్రీనివాసులకు, తహసీల్దార్ నాగార్జునరెడ్డికి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే అన్ని సంక్షేమ కార్యక్రమాలకు ఆధార్ మూలాధారమైనందున వాటిల్లో ఉండేటటువంటి తప్పును సరి చేయటానికి ఆధార్ సెంటర్ యజమానులకు యూఐడీఏఐ అవకాశం కల్పించాలన్నారు లేనట్లయితే పేద మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వ సంక్షేమపథకాలకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు.దీంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి పిలుపు

నవతెలంగాణ-సూర్యాపేట

ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలు జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కేంద్రంలో ఫండ్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు రోజులపాటు జరుగుతున్న మహాసభల సందర్భంగా మొదటి రోజు 25 న భారీ బహిరంగ సభ జరుగుతుందని అన్నారు.బహిరంగ సభకు ప్రజలు వెలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.



బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా పోలిట్ బ్యూరో సభ్యులు బృందా కారత్,బివి రాఘవులు , రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం లు హాజరవుతున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభలలో చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా జరుగు మహాసభల జయప్రదానికి అన్ని వర్గాల ప్రజలు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు కోట గోపి చెరుకు ఏకలక్ష్మి ,జిల్లా కమిటీ సభ్యులు జె.నరసింహారావు,దండా వెంకటరెడ్డి,మేకనబోయిన శేఖర్, వన్ టౌన్,టూ టౌన్ కార్యదర్శిలు సాయికుమార్,పిండిగ నాగమణి, జిల్లా నాయకులు చిన్నపంగి నరసయ్య, షేక్ జహంగీర్, అర్వపల్లి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి



పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించాలని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. సోమవారం తిరుమలగిరి మండల పరిధిలో తొండ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేసి మా ట్లాడుతూ పదవ తరగతిలో విద్యార్థులందరూ ఉత్తీర్ణులై మంచి మార్కులు సాధించి తిరుమలగిరిలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు అందరూ చేరాలని కోరారు. 30 ఏండ్ల తర్వాత ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పడిందన్నారు. వచ్చే ఏడాదిలో విద్యార్థులందరూ జూనియర్ కళాశాలలో చేరాలని కోరారు. అదేవిధంగా తొండ గ్రామంలో రూ.300 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని భవిష్యత్తులో ఈ ప్రాంతంలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులందరికీ మంచి చదువులు చదువుకునే అవకాశం ఈ పాఠశాల ద్వారా అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శాంతయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్, నాయకులు కందుకూరు అంబేద్కర్, శాగంటి రాములు, ఫతేపురం సుధాకర్, తదితర కాంగ్రెస్ నాయకులతో పాటు తిరుమలగిరి హైస్కూల్ ప్రధా నోపాధ్యాయులు దామర శ్రీనివాస్, జూనియర్ కాలేజ్ అధ్యాపకులు శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్టీజన్స్‌ను కన్వర్షన్ చేయాలి

- సీఐటీయు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట



ట్రాన్స్కో, జన్కో, డిస్కాంలలో ఉన్న 20వేల మంది ఆర్టిజన్స్‌ను వారి విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, తెలంగాణ విద్యుత్ ఆర్టీజన్స్ కన్వర్షన్ జేఏసీ జిల్లా చైర్మన్ మేడె మారయ్యలు డిమాండ్ చేశారు. టీవిఏసీజేఏసీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎస్ఈ కార్యాలయం ముందు ఆర్టిజన్స్ చేపట్టిన రిలే నిరాహారదీక్షలకు మద్దతు తెలిపిన మాట్లాడారు. ఆర్టిజన్స్ కన్వర్షన్ చేయడంతో విద్యుత్ సంస్థలపై పెద్దగా ఆర్థికభారం పడదన్నారు. ఈ విషయమై గతంలో డిప్యూటీ సీఎం, ట్రాన్స్కో, డిస్కాం సీఎండిలకు వినతిపత్రాలు అందజేయగా ప్రస్తుతం చర్చ నడుస్తుందన్నారు. కన్వర్షనా లేక స్టాండింగ్ ఆర్డర్ ప్రకారం గ్రేడ్ చెంజ్, ఇంక్రిమెంట్లు ఇవ్వడమా అని చర్చ నడుస్తుందని కన్వర్షన్ చేయాలన్నదే తమ డిమాండ్ అన్నారు. కన్వర్షన్ కోసం ఆర్టీజన్స్ అందరూ ఐక్యంగా ఉండాలన్నారు. ఈ నెల24 వరకు రిలే దీక్షలు, ఫిబ్రవరి 3 నుంచి 13 వరకు రాష్ట్ర జేఏసీ నాయకుల కన్వర్షన్ యాత్ర, 20న చలో విద్యుత్ సౌధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ జిల్లా కన్వీనర్ కొండ నకులుడు, వైస్ చైర్మన్ చినపంగి తిరుపయ్య, డివిజన్ చైర్మన్ ఎం.డి. రహమాన్, డివిజన్ కన్వీనర్ సంకేపల్లి దయాకర్, దోమట్టి మురహరి, వాంకుడోతు జీవన్, సీఐటీయు నాయకులు వెంకటనారాయణ, సిహెచ్. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు

నవతెలంగాణ-తుంగతుర్తి



ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు కోరారు.. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించి పార్టీ మహాసభలు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయని, ఈ మహాసభలలో పార్టీ నిర్మాణం కర్తవ్యాల గురించి చర్చించి నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ మహాసభలకు సీపీఐ(ఎం) జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు హాజరవుతారని తెలిపారు. దేశ రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను చర్చించి భవిష్యత్ పోరాటాలను రూపొందించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటిన 6 గ్యారంటీలను అమలు చేయకపోవడం చేత ప్రజలు తీవ్రమైన నిరాశలో ఉన్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను రూపొందించి అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు పల్లా సుదర్శన్, జాజుగాల్ల ముత్తయ్య, ప్రభాకర్, నాగయ్య, మల్లయ్య, లింగయ్య, మల్సూరు పాల్గొన్నారు.

గోదావరి జలాలు అందించాలని రైతుల రాస్తారోకో

- ఏపూరు సూర్యాపేట రహదారిపై భారీగా స్తంభించిన ట్రాఫిక్

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్



గోదావరి జలలాను ఎస్ఆర్ఎస్పి కాల్వల ద్వారా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు ఏపూర్ సూర్యాపేట ప్రధాన రహదారిపై రామోజీ తండా వద్ద రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం జనవరి 1 నుంచి ఎస్సారెస్పీ కాల్వల ద్వారా నీటిని విడుదల చేస్తామని ప్రకటించడంతో తామంతా సంతోషంతో పొలాలను చదును చేసి వరి నాట్లకు సిద్ధం చేశామని కాని జనవరి నెల పూర్తవుతున్న ఇంతవరకు ఒక్క చుక్క నీరు అందించలేదన్నారు. దీంతో తమ పొలాలు ఎండిపోతున్నాయని రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. తమ బాధను ఏ అధికారికి చెప్పుకున్న పట్టించుకునె పరిస్థితుల్లో లేరని ఏం చేయాలో అర్థం కాక ఇలా రోడ్డు పైకి వచ్చి ధర్నా చేస్తున్నామని రైతులు తమ ఆవేదనను వెలిబుచ్చారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గోదావరి జలాలను వెంటనే విడుదల చేసి తమ పొలాలను కాపాడాలని రైతులు వేడుకుంటున్నారు.

కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

కల్లు గీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కేజీ కేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కల్లు గీత వృత్తి పై సుమారు 5 లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నారు. వృత్తిలో విపరీతమైన ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ బ్రతుకుతెరువు కోసం ధైర్యం చేసి వృత్తిని కొనసాగిస్తున్నారన్నారు. గత ప్రభుత్వాల కంటే కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందిస్తదేమో అని గంపెడు ఆశతో ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన వాటిని అమలు చేస్తారని అనుకున్నాం 2024 అక్టోబర్ 18న రాష్ట్రస్థాయి సదస్సు హైదరాబాదులో జరిపి కాంగ్రెస్ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ 22 డిమాండ్స్‌ను రూపొందించి ప్రభుత్వానికి అందజేశామని అన్నారు. కానీ ఇప్పటివరకు ఏ ఒక్కటి పరిష్కారం కాలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే సభ్యత్వం కలిగిన వాళ్ళ రాష్ట్రంలో 2 లక్షల 50 వేల మంది ఉంటే 10 వేల మందికి మాత్రమే పంపిణీ చేశారన్నారు. ఏడాది కాలంలో చనిపోయిన వారి కుటుంబాలకు, వికలాంగులైన వారికి ప్రభుత్వం ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా రూ.7 కోట్ల 95 లక్షలు ఇప్పటివరకు బాధితులకు అందలేదన్నారు. కల్లు గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎలుగూరి గోవిందు మాట్లాడుతూ 50 ఏండ్లు నిండిన గీత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న రూ.2వేల పెన్షన్‌ను చేయూత పథకం ద్వారా రూ.4వేలకు పెంచుతామని ఎన్నికల ప్రణాళికలో ప్రకటించారు. ఇంకా ఇది ఆచరణ రూపం దాల్చలేదన్నారు. వృత్తిలో ప్రమాదాలు జరిగిన వారికి టాడి కార్పొరేషన్ నుండి ఇస్తున్న తక్షణ సహాయం దహన సంస్కారాల కొరకు 25,000లు, దెబ్బలు తగిలిన వారికి 15,000 బడ్జెట్ లేదనే పేరుతో నిలిపివేశారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అబ్బగాని బిక్షం గునగంటి కృష్ణ జిల్లా సహాయ కార్యదర్శి బత్తుల జనార్ధన్ జిల్లా ఉపాధ్యక్షులు జెరిపోతుల కృష్ణ నోముల వెంకన్న బట్టిపల్లి నాగ మల్లయ్య జిల్లా కమిటీ సభ్యులు అబ్బగాని కాశయ్య మండవ సైదులు బెల్లంకొండ ఇస్తారి సోమగాని మల్లయ్య బొల్లెపల్లి శ్రీనివాస్ బోడ సైదులు బోడ పరుశరాములు గుండగాని శ్రీనివాస్ డొనేట్ పిచ్చయ్య అనంతుల చంద్రయ్య బత్తిని నరేష్ పుట్ట చంద్రయ్య సిగ యాదయ్య గడ్డం ఎల్లమ్మ బూర సైదమ్మ యర్రగాని అనసూర్య పసునూరి నరసమ్మ పాల్గొన్నారు.

నాన్న బాట.... గెలుపు వేట

తండ్రి రాజకీయ చరిష్మా తనయకు వర్తించేనా

నవతెలంగాణ-తుంగతుర్తి





నాన్నకు ప్రేమతో అంటూ ప్రజా జీవితంలోకి వచ్చింది దాయం ఝాన్సీ రాజిరెడ్డి తండ్రి ఆశయాల సాధనకు ప్రజామోదం పొందేందుకు ప్రయత్నిస్తుంది. తుంగతుర్తి మండల రాజకీయాల్లో సుదీర్ఘ కాలం పాటు సేవలు అందించిన ప్రజా నాయకుడు దాయం విక్రం రెడ్డి. మండలంలో పిలిస్తే పలికే నేతగా విక్రమ్ రెడ్డికి మంచి గుర్తింపు ఉంది.విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పుడు ఎం ఎల్ పార్టీలో పనిచేశాడు. అనంతరం 1981లో సిపిఐ నుండి వెంపటి సర్పంచిగా నల్గొండ జిల్లాలో అత్యధిక మెజార్టీ సాధించి గుర్తింపు తెచ్చుకున్నాడు.అనంతరం టీడీపీ నుంచి సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.తర్వాత 1994లో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో దాయం విక్రమ్ రెడ్డి భార్య సుజాత ఎంపీటీసీగా గెలుపొందారు.2002వ సంవత్సరంలో నాటి తుంగతుర్తి ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు సహకారంతో తిరుమలగిరి మార్కెట్ చైర్మెన్‌గా సేవలందించారు. మండలంలోని వెంపటి గ్రామపంచాయతీ కిందికి వచ్చే దేవుని గుట్ట తండ, రామన్నగూడెం, మేఘ్య తండ తోపాటు రావులపల్లి, మానాపురం గ్రామాల ప్రజలకు విక్రమ్ రెడ్డి మాటే వేద వాక్కు.2014 తర్వాత బీఆర్ఎస్‌లో చేరి పార్టీ అభివృద్ధి కోసం పని చేశారు. ప్రతి పేదవాడు సంతోషంగా ఉండాలనేదే విక్రం రెడ్డి ఆశయమని, ఆయన అడుగుజాడల్లో నేను కూడా పేదల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని దాయం ఝాన్సీ రాజిరెడ్డి అన్నారు. ఈ మేరకు నాన్న బాటలోనే ఆమె నడుస్తూ ప్రజలందరినీ కలుస్తున్నారు. మూడు దశాబ్దాల రాజకీయ జీవితంలో అందరివాడిగా గుర్తింపు పొందిన నాన్న మాదిరి తాను నడవాల నుకుంటున్నట్లు దాయం ఝాన్సీ రెడ్డి చెబుతున్నారు. గత సంవత్సర కాలంగా మండలంలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యేతో పాటు హాజరవుతూ అందరి నాయకులతో పరిచయాలు పెంచుకుంటుంది. సమాజం కోసం నాన్న తపించిన తీరుగానే తాను నడుస్తానంటూ,స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్,కాంగ్రెస్ నాయకుల,మండల ప్రజల ఆశీస్సులతో వచ్చే జెడ్పిటిసి ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు తెలిపారు. తన గెలుపు ఖాయమని ఝాన్సీ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

పద్మశాలి అన్నదాన కమిటీ అధ్యక్షునిగా వీరమల్లు

నవతెలంగాణ-మఠంపల్లి

శ్రీలక్ష్మి నరసింహస్వామి అఖిలభారత పద్మశాలి నిత్యాన్నదాన సత్రం కమిటీ అధ్యక్షుడిగా చిన్నంవీరమల్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన సోమవారం తెలిపారు.ఈఎన్నికలో పద్మశాలి సంఘం నాయకులు కుమారస్వామి, చిలువేరిఅంజయ్య జిల్లా ఉపాధ్యక్షుడు ముశంనరసింహ, కొండ లక్ష్మీనారాయణ, నియోజకవర్గ అధ్యక్షుడు గుర్రంమార్కండేయ, పిల్లలమర్రి పుల్లారావు చింతలపాలెం మాజీ సర్పంచ్ గోనెఅంకయ్య, అనబత్తుల వేణు, పిండిప్రోలు రామచంద్రయ్య, మిట్టకోల సాయి, కొంగరి నరసింహారావు, పున్నా వెంకటేశ్వర్లు, పిల్లలమర్రి శ్రీనివాసు, ఆవారి రాజు, ఎలగందుల మధు, దామర్ల శ్రీనివాస్, అనుముల రామారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



- జిల్లా అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

తెలంగాణ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ పి.రాంబాబు చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్ బడేసాబ్, జిల్లా కార్యదర్శి షేక్ జాఫర్, షేక్ ఇలియాజ్ మహమ్మద్, మోహమ్మద్ అమీనుద్దీన్, షేక్ జానీ బాబు, ఎండి కరీం ఖాన్, ఎండి గౌస్, అర్షద్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు వాటర్ ఫిల్టర్ అందజేత

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

విద్యార్థుల అవసరార్థం తమ దాతృత్వ గుణంతో నెమ్మికల్ గ్రామానికీ చెందిన రిటర్డ్ లెక్చరర్ దండ వెంకటరెడ్డి తన మనవడు క్రీశం పుట్టిన రోజు సందర్భంగా సోమవారం ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్‌ను స్కూల్‌కు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.విమల వెంకట్‌రెడ్డి నీ సన్మానించారు . ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షునిగా కిరణ్

నవతెలంగాణ-మద్దిరాల

బీజేపీ మండల అధ్యక్షునిగా వడ్డానం కిరణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ...నా నియామకానికి సహకరించిన రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య, జిల్లా కన్వీనర్ కాపు రవికుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు.

బాధితులకు ఫోన్లను అప్పగించిన పోలీసులు

నవతెలంగాణ-తుంగతుర్తి

అజాగ్రత్తతో పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను కనిపెట్టి సంబంధిత బాధితులకు సోమవారం వారి యొక్క ఫోనులను పోలీస్ స్టేషన్లో పోలీసులు అందజేశారు.తుంగతుర్తి సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు వ్యక్తులు మొబైల్ ను పోగొట్టుకోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు సెల్ ఫోనులను పోగొట్టుకున్న ముగ్గురు వ్యక్తులు తుంగతుర్తి పోలీసు లకు ఫిర్యాదు చేశారు .దీంతో తుంగతుర్తి సీఐ డి శ్రీను నాయక్ తుంగతుర్తి ఎస్సై ఆర్ క్రాంతి కుమార్ అట్టి మొబైల్ ను సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ట్రెస్ చేసి బాధితులకు అప్పగించినారు. ఇప్పటివరకు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా మొత్తం 21 మొబైల్స్ ట్రేస్ చేసి బాధితులకు అప్పగించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ తమ సర్కిల్ పరిధిలో ఎవరిదైనా మొబైల్ పోగొట్టుకున్నా, దొంగలించబడినా వేంటనే పోలీసులకు ఫిర్యాదు చేస్తే త్వరగా మొబైల్స్ ని ట్రేస్ చేయవచ్చు అని తెలిపినారు. ఈ సందర్భంగా పోలీసులకు బాధితులు ధన్యవాదాలు తెలిపారు.

అధికారంలో ... ప్రతిపక్షంలో ఉన్నా .. బీఆర్ఎస్ రైతుల పక్షమే

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్

నవతెలంగాణ-నేరేడుచర్ల



బీఆర్ఎస్ అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా రైతుల పక్షమేనని అని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యుడు, బడుగుల లింగయ్య, హుజూర్‌నగర్ నియోజక వర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో వారు మాట్లడుతూ, కాంగ్రెస్ అధికారం వచ్చి 14 నెలలో కాలంలో, ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి, అన్ని వర్గాల ప్రజల్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. ఈ ఏడాది కాలంలో కాంగ్రెస్ పరిపాలనలో 402 రైతు ఆత్మహత్యలు జరిగాయని, రుణమాఫీ పూర్తిగా కాలేదని రైతు భరోసా ఇవ్వాలేదని, భూములేని పేదలకు, కౌలు రైతులకు సాయం ఏమైందని, పెన్షన్లు పెంపు ఏమైంది అని, మహిళలకు రూ.2500, తులం బంగారం, ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. రైతులకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని అన్నారు. పూర్తిగా రైతు వ్యతిరేక ప్రభుత్వం రాష్ట్రంలో నడుస్తుందని, రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అ పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు,పాలక వీడు మండల అధ్యక్షుడు అంజిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయాబాబు, మాజీ మార్కెట్ చైర్మెన్ శ్రీధర్ బాబు, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్న బోయిన సైదులు, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, హుజూర్‌నగర్ మాజీ జడ్పీటీసీ సైదిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ కడియం వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్, ఎల్లబోయిన లింగయ్య, అనంత శీను, తదితరులు ఉన్నారు.

ప్రధానోపాధ్యాయునిపై దాడిచేసిన వారిని శిక్షించాలి



తుంగతుర్తి...

నవతెలంగాణ-తుంగతుర్తి

రంగారెడ్డి జిల్లా జెడ్పీహెచ్ఎస్ తుక్కుగూడ ప్రధానోపాధ్యాయులు కంబాల రాములు పైన జరిగిన దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు నవీన్ ప్రసాద్ డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయులపై దాడిని ఖండిస్తూ డిటిఎఫ్ తుంగతుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ తుంగతుర్తి ఉపాధ్యాయులు గుజ్జ భాస్కర్, సహదేవ్, యాకయ్య కృష్ణవేణి, ఆకారపు రవికుమార్, రాజన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

మోతే : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులపై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేశారు. సోమవారం మండలములోని అన్ని పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డీలాలు మాట్లాడుతూ గత సంవత్సరం డిసెంబర్ 24న మతం ముసుగులో ఆ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థికి మోకాలు తగిలి తే కాలు తగిలిందనే నేరంతో 50 మంది అసంఘిక శక్తులు పాఠశాలలో ప్రవేశించి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు బట్టలు చించి అసభ్య పద జాలముతో విచక్షణ రహితంగా కొట్టారని విచారం వ్యక్తం చేశారు . వెంటనే దాడికి పాల్పడిన శక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు ఏ శ్రీనయ్య ప్రధాన కార్యదర్శి నరేందర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: తుక్కుగూడ జిహెచ్ఎం కంబాలపల్లి రాములు టీచర్ పై జరిగిన మూక దాడిని ఖండిస్తూ నేరేడుచర్ల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామంలో సోమవారం నిరసన తెలిపారు. ఈసందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడలో జిహెచ్ఎంగా పనిచేస్తున్న కంబాలపల్లి రాములు పై గత నెల 23 న అయ్యప్ప మాల ధరించిన విద్యార్థిని మందలించారని నెపంతో మత సంస్థల ముసుగులో కొంతమంది దుండగులు చేరి గుంపులుగా చేరి పాఠశాలపై దాడి చేసి ప్రధానోపాధ్యాయులు రాములు పై అసభ్య పదజాలంతో దూషిస్తూ సభ్య సమాజం సిగ్గుపడేలా భౌతిక దాడి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, బట్టు మధు, ఉపాధ్యాయులు రషీద్ ఖాన్, జానకి రాములు, శౌరి, కెవి రావు, అన్నపూర్ణ, నాగండ్ల నరసింహారావు, మాధవి, నాగమణి, హ్రున్, జానయ్య, భానుమతి, వెంకటేశ్వర్లు, కొనతం వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

కాలమాన పట్టిక ఆవిష్కరణ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్రంలో కాంగ్రెస్ ఏర్పాటైన అనంతరం హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలో వివిధ రంగాలలో సుమారు రూ.1000 కోట్లతో చేసిన అభివృద్ధి పనుల ఛాయాచిత్రాల కాలమాన పట్టికను ఉస్మానియా జేఏసీ నాయకులు టీపీసీసీ జాయింట్ సెక్రెటరీ చామకూరి శ్రీధర్ ఏర్పాటుచేసిన కాలమాన పట్టికను కాంగ్రెస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్, పార్టీ పట్టణ కార్యదర్శి తన్నీరు మల్లికార్జున్,మంజు నాయక్, దొంగరి వెంకటేశ్వర్లు, గళ్ళ వెంకటేశ్వర్లు, కారింగుల వెంకటేశ్వర్లు, ఆదరణ శ్రీనివాసరెడ్డి, కుక్కడపు మహేష్, కోలపూడి యోహాన్, కోడి ఉపేందర్, సుదర్శన్ బెల్లంకొండ గురువయ్య, భాస్కర్‌నాయక్ పాల్గొన్నారు.

21, 22న గ్రామసభలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-చిలుకూరు

ఈనెల 21,22న జరిగే గ్రామసభలను విజయవంతం చేయాలని ఇన్‌చార్జి ఎంపీడీవో జగదీష్ అన్నారు. సోమవారం మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 21,22 తేదీలలో మండలంలోని 17 గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తున్నందున అందరూ రేషన్‌కార్డు ,ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని మండలంలోని 17 గ్రామాలలో ఉన్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలి

- అధికారులను కోరిన మాజీ ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలోని అన్ని గ్రామాల్లో అర్హులైన పేదలందరికీ వివక్ష లేకుండా సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు ఎన్‌వీ.సుబ్బారావు అధికారులను కోరారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో మాజీ ఎంపీపీ భూక్యాగోపాల్ నాయక్, మాజీ జెడ్పీటీసీ బుజ్జి మోతిలాల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు,వివిధ గ్రామ శాఖల నాయకులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డుల అర్హుల ఎంపికపై ఎంపీడీవోతో చర్చించారు.అనంతరం వారు మాట్లాడుతూ తప్పుడు ప్రచారం నమ్మవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు పేదలందరికీ అందేవిధంగా రాష్ట్ర భారీ నీటిపారుదల ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. కొత్త రేషన్ కార్డుల విషయంలో అపోహలు వద్దని, ప్రస్తుతం జరుగుతున్న సర్వేతో పాటు రేపు జరగబోయే గ్రామ సభల్లో అర్హులను కూడా గుర్తించి వారి నుండి దరఖాస్తులు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పాలకవీడు మాజీ ఎంపీటీసీలు మీసాల ఉపేందర్, కవిత నీమానాయక్, శేషు, భూషిపలి వెంకట్‌రెడ్డి, మునగాల భాస్కర్‌రెడ్డి, ముండ్ల నాగేష్, యతం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల పట్ల నిర్లక్ష్యం తగదు

నవతెలంగాణ-మునగాల

రాష్ట్ర ప్రభుత్వం సర్వేల పేరుతో సంక్షేమ పథకాలు అమలును నిర్లక్ష్యం చేస్తుందని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలోతెలిపారు. ఆరు గ్యారెంటీలలో భాగంగా అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని వ్యవసాయ కార్మి కులకు రూ.12 వేలు రైతు భరోసా అమలు కోసం గతంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారని గుర్తు చేశారు. వాటిని అమలు చేయకుండా ఈనెల 21 నుండి24 వరకు గ్రామాల లోసర్వేల పేరుతో కాలయాపన చేయడంతో అర్హులైన పేదలు సంక్షేమ పథకాలు అందని పరిస్థితి దాపురించిందన్నారు. ఈనెల 26 నుంచి రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించి, గ్రామాలలో, పట్టణాలలో అధికారులు సర్వేలు నిర్వహించారని గుర్తుచేశారు. ఈ సర్వేలలో గ్రామపంచాయతీ, మున్సిపల్ అధికారులకు వచ్చిన రేషన్ కార్డు లిస్టు ఏ ప్రాతిపాదికన వచ్చిందో ప్రజలకు తెలియజేయాలన్నారు. చాలా గ్రామాలలో ప్రభుత్వమే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని వ్యవసాయ కార్మికుల పేర్లను గుర్తించి గ్రామాలలో సర్వే చేస్తున్నారని లిస్టులో పేర్లులేని లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారన్నారు.వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, చేతి వృత్తిదారులకు వెంటనే పెన్షన్‌ను పెంచాలన్నారు. పేదల అసైన్మెంట్ భూములకు వెంటనే పట్టా హక్కులు కల్పించాలని కోరారు.

సాగుకు అనుకూలమైన భూములకే రైతు భరోసా

● అదనపు కలెక్టర్ గంగాధర్

నవతెలంగాణ-ఆత్మకూరుఎం



రియల్ ఎస్టేట్ వ్యాపార, కమర్షియల్‌లకు సంబంధించిన భూములను కాకుండా సాగుకు అనుకూలమైన భూములను మాత్రమే రైతుభరోసా ప్రభుత్వం అందిస్తుందని అదనపు కలెక్టర్ గంగాధర్ తెలిపారు. సోమవారం మండలకేంద్రంలోని తహ సీల్దార్ కార్యాలయంలో మండల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని కమర్షియల్ భూములను రికార్డుల నుంచి తొలగించి సాగుకు అనుకూలమైన, సాగు చేస్తున్న భూములను గుర్తించాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ రవికూమార్, ఎంపీడీఓ రాములునాయక్, డిప్యూటీ తహసీల్దార్ సఫియోద్దీన్,ఆర్ఐలు మల్లికార్జునరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బొమ్మలరామారం



యాదాద్రి భువనగిరి జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం డైరీ, క్యాలెండర్‌ను సోమవారం మండల కేంద్రంలోని మండలం విద్యా వనరుల కేంద్రంలో ప్రధానో పాధ్యాయుల సంఘం కోశాధికారి పగిడిపల్లి నిర్మలాజ్యోతి ఆధ్వర్యంలో ఎంఈఓ రోజారాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రధానో పాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం సంఘం కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలం ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి, ఉపేంద్ర,సంయుక్త రాణి, శ్రీనివాస్, రాజు, పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు,ఇండ్లు ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్‌కార్డు,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు బచ్చనగోని గాలయ్య,మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్,గ్రామ శాఖ కార్యదర్శి చిలువేరు అంజయ్య,నాయకులు కలకొండ సంజీవ,పొట్ట శంకరయ్య, పల్లెమల్లారెడ్డి, వీరమల్లయాదయ్య,చిలువేరు పెంటయ్య, కొండూరి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

ఆర్టిజన్స్ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలి

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని ఎస్ఈ ఆఫీస్‌లో సోమవారం తెలంగాణ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న సుమారు 20 వేల ఆర్టిజన్స్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం విద్యార్హతను బట్టి కన్వర్షన్ చేయాలని టీటీఏజేసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తలపెట్టిన రిలే నిరాహార దీక్షల సంఘీభావంగా యాదాద్రి జిల్లా ఎస్ఈ ఆఫీస్ ముందు ఆర్టిజన్ కార్మికులు రిలేనిరాహార దీక్షలు చేశారు. దీక్షలో భాగంగా జిల్లా చైర్మెన్ బక్కనగారి బాలరాజ్ కన్వీనర్ హైమత్, కోచైర్మెన్ చిలువేరు విజయ్‌కుమార్, కో కన్వీనర్ అప్పిడి రాజిరెడ్డి, సభ్యులు భాస్కర్‌రెడ్డి, సురేష్, శ్రీను, సైదులు, నరేష్, నరసింహస్వామి, తనీష్,ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఐడీ కార్డులు పంపిణీ

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఆ సంఘం ఉపాధ్యాయులకు సోమవారం గుర్తింపు కార్డులను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి,యాదాద్రి జిల్లా అధ్యక్షులు కుంట్ల అమరేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి గడసంతుల మధుసూదన్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామేశ్వర్,ప్రధాన కార్యదర్శి ఆనంద్,ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు కోమటిరెడ్డి నర్సింహా రెడ్డి, మాజీ అధ్యక్షులు జాలిగామ రామ్మోహన్, నారాయణపురం మండల విద్యాధికారి గోలి శ్రీనివాసులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఉదయ,వేణుగోపాల్, సురేందర్ రెడ్డి,ఉష, మండల శాఖ అధ్యక్షులు నంద్యాల చలపతిరెడ్డి,ప్రధాన కార్యదర్శి దోర్నాల రాము, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కాలం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు అందిస్తాం

నవతెలంగాణ-భువనగిరి

అర్హులకు రేషన్ కార్డుల పంపిణీ అనేది నిరంతర ప్రక్రియ అని మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ తెలిపారు. సోమవారం ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తుల సర్వేలో భాగంగా షియా కాలనీలో సర్వేను, వివిధ వార్డులలో జరుగుతున్న సర్వేను ప్రజలకు వివరించారు. 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఒక ఇల్లు, ఇంటి రుణం, రేషన్ కార్డులు ఇవ్వలేని నాటి ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ నెల నుండి అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈనెల 21 నుంచి 24 వరకు జరిగే వార్డు సమావేశాల్లో కొత్త వారు సైతం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారికి త్వరలోనే కొత్త రేషన్‌కార్డులు అందిస్తామన్నారు. ఆయన వెంట ఉడత రమేష్, ఎండి ఇఫ్తాకర్, బోయిని ధనలక్ష్మి,సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

'నవతెలంగాణ' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మోత్కూర్



నిజాలను నిర్భయంగా వెలికితీస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం కృషి చేస్తున్న పత్రిక నవతెలంగాణ అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. సోమవారం మోత్కూరు మున్సిపల్‌కేంద్రంలో నవ తెలంగాణ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించి మాట్లాడారు. నవతెలంగాణపత్రిక నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజల పక్షాన నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి, కమిషనర్ శ్రీకాంత్, మున్సిపల్ కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



తెలంగాణ నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం డైరీ, క్యాలెండర్ 2025 ను యాదాద్రి కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హను మంతరావు, అదనపు కలెక్టర్ గంగాధర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, ఉద్యోగ జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు టీ నాగిరెడ్డి, టీఎన్జీవో అధ్యక్షులు జగన్మోహన్ ప్రసాద్, కార్యదర్శులు ధరణికోట భగత్, మహమ్మద్ కదీర్,సెక్రెటరీ కోశాధికారి కె.శ్రీకాంత్, ఉపాధ్యక్షులు పెండెం శ్రీనివాస్, శశికాంత్‌గౌడ్, శైలజ ఆనంద్, కటకం సిద్దేశ్వర్, ఆసిప్, మోహన్‌కుమార్, శ్రావణ్‌కుమార్,చంద్రారెడ్డి,సంఘం సభ్యులు, టీజీఓ,టీఎన్‌జీఓ సభ్యులు పాల్గొన్నారు.

చెరువు కట్ట ప్రదేశంలో అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మోత్కూర్



చెరువు కట్ట ప్రదేశంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారి అనుమతితో అమర వీరుల స్మారక స్తూపం నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మందుల సామేలు ఆదేశించారు. స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కస్తూర్బా పాఠశాల వద్ద గల మినీస్టేడియంలో ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించడానికి రూ.2లక్షలు కేటాయిస్తూ తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్,వైస్‌చైర్మెన్ వెంకటయ్య, కౌన్సిలరు,కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

సీఎంకు లక్ష ఉత్తరాలు

నవతెలంగాణ-భువనగిరి

ధర్మ సమాజ్ పార్టీ పోస్ట్ కార్డు ఉద్యమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పలు డిమాండ్లతో కూడిన ఉత్తరాన్ని పోస్టు చేస్తున్నట్లు తెలిపారు. సోమవారం ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రహదారి బంగ్లాలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నల్ల నరేందర్‌మహారాజ్ మాట్లాడుతూ భారతదేశ సమస్తాన్ని అధికాసన రూపంలో నడిపించే సుప్రీం పవర్ భారత రాజ్యాంగం అందరికీ తెలిసిన విషయమేన్నారు. జనవరి 26 న జాతీయ జెండా వద్ద భారత రాజ్యాంగ గ్రంథాన్ని, దాని రూపశిల్పి డా. అంబేద్కర్ చిత్రపటాన్ని అక్కడ ఏర్పాటు చేయాలని, కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గాలయ్య, లింగస్వామి, మహేష్, శ్రీకాంత్, శివ, నర్సింగ్ పాల్గొన్నారు.

పసుల రామ్మూర్తిపై కేసు నమోదు చేయాలని వినతులు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

మందకృష్ణ మాదిగపై అనుచిత వాక్యాలు చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పసుల రామ్మూర్తిపై కేసు నమోదు చేయాలని చౌటుప్పల్ ఏసీపీ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లకు సోమవారం వినతిపత్రాలు అందజేశారు. వినతిపత్రాలు అందజేసిన వారిలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామిమాదిగ,చౌటుప్పల్ మండల పట్టణ అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్,ఎర్ర శంకర్, చీమకండ్ల శ్రీనివాస్, ఎర్రగౌతం, భాస్కర్, రమేష్,గణేష్,ప్రవీణ్, సుధాకర్, లింగస్వామి, సృజన్, లింగస్వామి, ప్రదీప్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఐటీఐ దగ్గర అండర్ పాస్ నిర్మాణం చేపట్టరా..?

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



పదేండ్ల నుండి అనేకమంది ప్రజలు ప్రభుత్వ ఐటీఐ దగ్గర నేషనల్ హైవే రోడ్డు దాటుతూ ప్రాణాలు పోగొట్టుకుంటే ఈ పాలకులకు పట్టదా అని, ఇంకా ఎన్ని ప్రాణాలు పోతే అండర్‌పాస్ నిర్మాణం చేపడతారని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా తక్షణం భువనగిరి ఐటీఐ దగ్గర జాతీయ రహదారి పైన అండర్ పాస్ నిర్మాణాన్ని చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. సోమవారం అండర్‌పాస్ నిర్మాణ సాధన కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి ప్రభుత్వ ఐటీఐ దగ్గర నేషనల్ హైవే దాటి రామకృష్ణాపురం పెంచికల్‌పహాడ్‌తో పాటు ఇతర గ్రామాలకు వెళ్లడానికి అండర్‌పాస్ నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామకృష్ణాపురం, పెంచికల్‌పహాడ్ గ్రామాలతో పాటు నాలుగు మండలాలకు చెందిన 40 గ్రామాలకు పైగా ప్రజలు జాతీయ రహదారిని దాటి భువనగిరికి ఇతర ప్రాంతాలకు నిత్యము వివిధ అవసరాల కోసం విద్యా, వైద్యం, ఉపాధి, వ్యాపారం, చేతివృత్తిదారులు, రైతులు, వ్యవసాయ కూలీలు వందలాదిమంది రాకపోకలు కొనసాగిస్తున్నారని తెలిపారు. కానీ రోడ్డు దాటడానికి సరైన మార్గం లేక అండర్ పాస్ నిర్మాణం చేయకపోవడంతో రోడ్డు దాటుతూ ప్రమాదాల గురై తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని తెలిపారు. ఇప్పటికే కేర్చుపల్లి మాజీ సర్పంచి భర్త బాలరాజు, చీమల కొండూరుకు చెందిన బుగ్గ కిష్టయ్య, పోచంపల్లికి సంబంధించి సత్తిరెడ్డి లాంటి వాళ్ల 20 మందికి పైగా చనిపోయి 80 మందికి పైగా గాయపడి అంగవైకల్యంతో వికలాంగులుగా మారారని ఆవేదన వెలిబుచ్చారు. గాయపడిన వాళ్లు తమ వైద్యం కోసం లక్షల రూపాయలు ఖర్చు చేశారని, నేటికీ పని చేసే పరిస్థితుల్లో లేరని, చనిపోయిన వ్యక్తుల కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఆనాడు రోడ్డు నిర్మాణం జరిగిన నాడే అండర్ పాస్ నిర్మాణం చేపట్టేది ఉండనని ఇప్పటికైనా హైవే అథారిటీ అధికారులు, కలెక్టర్, స్థానిక పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు స్పందించి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు అండర్ పాస్ నిర్మాణం కోసం తగిన బాధ్యత తీసుకోవాలని కోరారు. చనిపోయిన కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర మాజీ కార్యదర్శి బట్టు రామచంద్రయ్య, మున్సిపల్ మాజీ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ, అండర్‌పాస్ నిర్మాణ సాధన కమిటీ కన్వీనర్ సిల్వేరు ఎల్లయ్య, కో కన్వీనర్లు మందడి సిద్ధారెడ్డి, కంచి మల్లయ్య, సిల్వేరు మధు, కళ్లెంసుదర్శన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, సీపీఐ(ఎం) భువనగిరి పట్టణకార్యదర్శి మాయ కృష్ణ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ అబ్బగాని వెంకటేశం, భువనగిరి మండలం మాజీ ఎంపీపీ కేశపట్నం రమేష్, మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, పెంచికలపహాడు మాజీ సర్పంచ్ సిల్వేరు పుష్ప, బాల్ద ఐలయ్య, వీరవెల్లి మాజీ ఎంపీటీసీ రాచమల్ల లక్ష్మి, కేర్చిపల్లి మాజీ సర్పంచి దయ్యాల విజయ, సింగిల్ విండో డైరెక్టర్ చింతల వెంకటరెడ్డి, ఆయా గ్రామాలకు సంబంధించిన వాకిటి వెంకటరెడ్డి, కొలను రామ్ రెడ్డి, బుగ్గ చంద్రమౌళి, దొడ్డి భిక్షపతి, కొమురవెల్లి వెంకటరెడ్డి, బాలల రాములు, భువనగిరి రాములు,శివ,రాహుల్, చంద్రమౌళి, భాగ్యమ్మ, పుష్ప, శేఖర్‌రెడ్డి, అశోకు, బలరాం, పారిజాత, జనార్ధన్, అశోక్, యాదగిరి, మైసయ్య, పోషయ్య, కృష్ణ పాల్గొన్నారు.

పేదలకు ఇండ్లు, స్థలాలు, రేషన్ కార్డులు ఇవ్వాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలకేంద్రంలో పేదలను గుర్తించి ప్రభుత్వం ఇండ్లు, స్థలాలు, రేషన్‌కార్డులు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. ఆలేరు మండల కేంద్రంలో సోమవారం ఆ పార్టీ కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశం మొరిగాడి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు పట్టణంలో వందలాది కుటుంబాలు దశాబ్దాలుగా నివాసం ఉంటున్నాయన్నారు. ఒకే ఇంటిలో రెండు, మూడు కుటుంబాలు ఉండి అవస్థలు పడుతున్నాయన్నారు. ప్రభుత్వాలు పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. ఆలేరు పట్టణంలోని పేదలకు మొదటి విడతలో వెయ్యి ఇండ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆలేరు పట్టణానికి ఉపాధి కొరకు అనేక ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చి స్థిరనివాసం లేక దశాబ్దాలుగా ఇక్కడ అద్దెఇండ్లలో నివాసం ఉండి జీవనం సాగిస్తున్నారని వివరించారు. 15 ఏండ్లుగా పేదలకు రేషన్ కార్డు ఇవ్వడంలో తీవ్ర జాప్యం చేశారన్నారు. రేషన్ కార్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ,వెంటనే అరులైన పేదలందరికీ తెల్లరేషన్ కార్డులివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్, పట్టణ నాయకులు వడ్డేమాన్ బాలరాజు, బొప్పిడి యాదగిరి, కాసుల నరేష్ ,ఘనగాని మల్లేష్, గొడుగు దాస్ తదితరులు పాల్గొన్నారు.

పథకాల సర్వే పారదర్శకంగా చేపట్టాం

● కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-మోటకొండూరు



ఈనెల 26వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు పథకాల సర్వే పూర్తి పారదర్శకంగా చేపట్టామని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం మోట కొండూర్ మండలంలోని మాటూరు గ్రామంలో రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లసర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వ్యవసాయ యోగ్యం కాని భూములకు రైతు భరోసా వర్తించదని తెలిపారు. సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలను అధికారులు ఇప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. అర్హుల ఎంపిక ఎంత ముఖ్యమో అనర్హుల ఎంపిక కూడా అంతే ముఖ్యమన్నారు. భూభారతి (ధరణి) పోర్టల్ నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందన్నారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శాంతి లాల్, ఎంపీడీవో ఇందిరా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



ప్రశంసలందుకున్న పోలీస్ సిబ్బంది

నవతెలంగాణ-రామన్నపేట

ఒక యువకుడు రైలు పట్టాలపై ఆత్మహత్య చేసుకుంటున్నాడన్న 100 కాల్ సమాచారంతో సోమవారం మధ్యాహ్నం రావడంతో అప్రమత్తమైన స్థానిక పోలీసులు వెంటనే రామన్నపేట-చిట్యాల మధ్య రైల్వేట్రాక్ వద్దకు చేరుకొని యువకున్ని రక్షించారు. మండలంలోని ఇస్కిళ్ళ గ్రామానికి చెందిన రాపర్తి మహేష్‌ను గుర్తించి రక్షించారు. ఇస్కిల్ల గ్రామానికి తీసుకెళ్లి ఆ యువకున్ని తల్లిదండ్రులకు పెట్రో కార్ సిబ్బంది అప్పగించారు. జీవితంపై అవగాహన కల్పించినట్లు ఎస్సై పి.మల్లయ్య తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, CHOUTUPPAL, YADADRI BHUVANAGIRI DISTRICT, AT: CHOUTUPPAL
O.S.No.10 of 2025
Between:
Smt.Abbaraju Anitha & Others. ...Plaintiffs
AND
1.The Tahsildar/Choutuppal Mandal, Yadadri Bhuvanagiri
2.All concerned ...Defendants
To,
All Concerned
NOTICE
The above named plaintiffs have filed suit for Declaration to Declare the planitiffs are the legal heirs of Late Abbaraju Pramila @ A. Prameela W/o.Late A.V.Subba Rao and Late Abbaraju Venkata Laxmi Purna Bhasker Rao S/o. Late A.V.Subba Rao and Late Abbaraju Pramila @ A.Prameela who had acquired the schedule property as absolute owner and peaceful possessor of the Property Open Land Bearing Plots Nos.244 and 245, each plot admeasuring an area 200 Sq Yards in all admeasuring Nos. 334 and 338/ఆ, ఇ, ఈ, రు, 28, situated at "Adi Padmavathi Nagar" in Panthangi Revenue Village, Choutuppal, Revenue Mandal, Nalgonda District, Under Gundlabavi Gram panchyat, Under registered, Sub District, Ghoutuppal and bounded by: North: 33-0' Wide Road, South: Plot Nos. 233 & 234, East: Plot No. 243 and West: Plot No. 246 and against the defendant which is posted to 11-02-2025 for appearance.
Any person or persons having any objection or claim may appear through person or pleader with relevant documents if any before the above court at 10:30 AM on 11-02--2025 or else the mater will be decided ex-party.
Sd/-
//BY ORDER OF THE COURT//
A.VENKAT RAMANA REDDY
ADVOCATE
Plot No.79, N/P, Aditya Nagar, Ghurramguda, Badangpet Nagarpanahcya Balapur Mandal, R.R.District, Cell No: 9440755644 9573846916


పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్‌పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 2003-04 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు సోమవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యనేర్పిన గురువులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులంతా ఒకే చోట కలుసుకొని చిన్ననాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. 21 ఏండ్ల తర్వాత ఒకే వేదికపై కలిసే సరికి వారికి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ కార్యక్రమంలో గురువులు అక్కెనపల్లి పట్టాభిరామారావు, మారుపాక ఆంజనేయులు, మల్లేశ్వరి, బాతరాజు అంజయ్య, కానుగుల వెంకటయ్య, యాదగిరి, రంగయ్య, మోహన్‌రెడ్డి, బిక్కు, కెఎల్ఎం.చార్యులు, దేవేందర్‌రెడ్డి, పార్థసారథి, శివజ్యోతి, కమలాదేవి, వెంకటముత్యాలు, విజయశ్రీ, బొడ్డు ముత్యంగౌడ్, మచ్చేందర్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

సర్వేను పాదదర్శకంగా నిర్వహించాలి



● అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

సర్వేను పారదర్శకంగా నిర్వహించి ప్రతి ఒక్కరి పేదవారికి.లబ్ధి చేకూరే విధంగా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి అన్నారు సోమవారం. మండలంలోని కాపురాయిపల్లి గ్రామంలో సర్వేను పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వం అందించనున్న నాలుగు సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరిని అర్హులు చేసే విధంగా గ్రామసభలను పారిదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. గ్రామంలో రేషన్ కార్డులో పేరు రాని వారిని తిరిగి అప్లికేషన్ చేసుకునే విధంగా వారికి తగిన సూచనలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సునంద, ఇన్‌చార్జి తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో రాపర్తి భాస్కర్‌గౌడ్, ఆర్ ఐ వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్ పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-రామన్నపేట



యాదాద్రి భువనగిరి జిల్లాలోని పోచంపల్లి మండల కేంద్రంలో ఈ నెల 31 ఫిబ్రవరి 1 లో నిర్వహించే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయడానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు అధిక సంఖ్యలో తరలి రావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని స్థానిక శ్రీ హిందూ డిగ్రీ కళాశాలలో సోమవారం మహాసభల కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్‌కుమార్, మండల నాయకురాలు పొట్లచెరువు గాయత్రి, బత్తిని సందీప్, మేకల శివ పాల్గొన్నారు.

వేములవాడ రాజరాజేశ్వరి ఆలయంలో ప్రత్యేకపూజలు

● బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ బీర్ల అనిత

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ బీర్ల అనిత కుటుంబ సమేతంగా, వేములవాడ రాజరాజేశ్వరి ఆలయంలో స్వామి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆ తర్వాత ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనం చేయగా,ఆలయ అధికారులు స్వామి వారి లడ్డూప్రసాదం అందజేశారు. అనంతరం భక్తులకు ప్రీతి ప్రధానమైన, ప్రసిద్ధి చెందిన కోడెమొక్కు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు బీర్ల కమిటీ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వ్యక్తిగత అనుచరులు కుమారస్వామి, బలరాం, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన చౌడబోయిన నర్సమ్మ, దండు ఉప్పలమ్మ,ఇండ్ల నర్సయ్య ,పారుపల్లి శేఖర్‌ల కుటుంబ సభ్యులను మాజీ సర్పంచ్ వడ్ల నవ్య శోభన్‌బాబు సోమవారం పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుల కుటుబాలకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు తక్షణ సహాయంగా ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు చౌడబోయిన కనకయ్య, ఐలయ్య,ముకుందం,మహేష్, లక్ష్మీనారాయణ, మహేష్, పరుశరాములు,మల్లేష్, ఎల్లయ్య, శ్రీకాంత్,నరసయ్య, ఉప్పలయ్య ఆంజనేయులు,నరసమ్మ,పూలమ్మ, రాజు, నరేష్, అంజయ్య, పి.రాజు ,అంజయ్య, ప్రశాంత్, అంజయ్య, ఎల్లయ్య , ఉప్పలయ్య, ఎల్లమ్మ, ఐలమ్మ, రాజు పాల్గొన్నారు.

ప్రసాద్‌ను సన్మానించిన ముదిరాజ్ సంఘం సభ్యులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలకేంద్రంలో సోమవారం పెద్దమ్మతల్లి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో టీఎంజీఇఏ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన బి.ప్రసాద్‌ను శాలువాతో సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి.బాలయ్య, మధుసూదన్, నరేష్, ఉపేందర్, ఆంజనేయులు, సంతోష్, యాదగిరి, కృష్ణ, కొండల్, కరుణాకర్, హుస్సేన్, అశోక్, కుమార్, క్రాంతి, బాలకృష్ణ, సభ్యులు పాల్గొన్నారు.

సైనిక గ్రూప్ ద్వారా ఉచిత పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలకేంద్రంలో సైనిక గ్రూప్ ద్వారా ఎస్ఐ రజనీకర్ చేతుల మీదుగా పేద, మధ్యతరగతి కుటుంబం నుండి స్టేట్,సెంట్రల్ (ఆర్మీ, సీఆర్పీఎఫ్, ఐటీబీపీ, బీఎస్ఎఫ్) తదితర పోలీస్ ఉద్యోగాల కోసం కష్టపడి చదివే విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రజనీకర్ మాట్లాడుతూ సైనికగ్రూప్ ఫౌండర్స్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆంజనేయులు,సైనిక గ్రూప్ ఫౌండర్,కానిస్టేబుల్ బి.ప్రసాద్, ఫైజల్, విజయ, ఆంజనేయులు, జహంగీర్, పోలీస్ సిబ్బంది, అభ్యర్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రామసభలు

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

ప్రభుత్వం నాలుగు సంక్షేమ పథకాలకు ప్రజలకు అందజేసే అందుకోసం నేటి నుంచి ఈనెల 24వరకు మండలంలోని గ్రామాలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేక అధికారి వనం రాజారావు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాములు నాయక్ అధ్యక్షతన రెవెన్యూ, వ్యవసాయ, ఉపాధి హామీ అధికారుల, గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ సఫియోద్దీన్,ఇన్‌చార్జి ఎంపీఓ లోకేశ్వర్‌రెడ్డి, వివిధ శాఖలఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. సోమవారం మినీ మీటింగ్‌హాల్‌లో అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్‌తో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వేడుకలు నిర్వహించనున్నందున అందుకనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రతిబింబించేలా స్టాల్స్, శకటాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రొటోకాల్‌ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ శోభారాణి, భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

నవతెలంగాణ-చండూరు

క్రీడలు మానసిన ఉల్లాసాన్ని కలిగిస్తాయని మాజీ ఎంపీపీ తోకల వెంకన్న అన్నారు. ఇటీవల నిర్వహించిన టోర్నమెంటులో చండూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 10 వార్డు లకు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో 8 వార్డు మొదటి విజేతగా,1వ వార్డు ద్వితీయ బహుమతి,3వ వార్డు తతీయ బహుమతి గెలుపొందారు. గెలుపొందిన విజేతలకు మాజీ ఎంపీపీ తోకల వెంకన్న , భూతరాజు దశరథ చేతుల మీదుగా సోమవారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. విజేతలకు తన సొంతగా రూ.10వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గందూరి జానార్దన్, మాజీ వార్డు మెంబర్ కారింగు యాదయ్య, తమ్మడగొని మల్లేష్, పిట్టల రాంబాబు, వేణు తదితరులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన ఓర్సు సురేష్ అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులో ఉన్న కుటుంబానికి అండగా ఉండాలని లక్ష్యంతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన 56 వేల చెక్కును సోమవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు , కాంగ్రెస్ మండల నాయకులు మందుల బీరప్ప లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దండు లింగస్వామి , బొల్లం యాదగిరి , ఐత రాజు పెద్దులు , బొడ్డుపల్లి వెంకన్న , కూతాటి బిక్షమయ్య, ఓర్సు వెంకన్న , మాలిగ మహేష్ , బొడ్డుపల్లి రాజు , ఆరకంటి పాపయ్య , అద్దంకి రామలింగం , పాలంచి సైదులు , జమ్మల రాందాస్ , బిమనపల్లి చందు , వల్లూరి నరేష్ , అద్దంకి రామలింగం తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- కల్లుగీత కార్మికసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలో నందనం గ్రామంలో తాటి ఈత ఉత్పత్తుల శిక్షణ, నీరా కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని,గీత కార్మికులు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఈ విషయమై కలెక్టర్ కార్యాలయం ముందు ఆ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా జయరాములు మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియాలకు నిధులు కేటాయించి బాధితులకు అందించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వృత్తి చేస్తున్న ప్రతిగీత కార్మికుడికి సేఫ్టీ మోకులను అందించాలని డిమాండ్ చేశారు.జిల్లాలో 18 వేలకు పైగా గీత కార్మికులు వృత్తి చేస్తున్నారని, ఈ వృత్తి చేస్తున్న క్రమంలో ఈ సంవత్సర కాలంలో జిల్లాలో రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా 80 మందికి పైగా వృత్తిలో ప్రమాదానికి గురయ్యారన్నారు.వారందరికీ ఎక్స్‌గ్రేషియా మంజూరైనా ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో ఆయా కుటుంబాలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. భువనగిరి



మండలం నందనం గ్రామంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో శంకుస్థాపన చేసిన తాటి ఈత ఉత్పత్తుల శిక్షణ, నీరా కేంద్రం ఇప్పటివరకు ప్రారంభించకపోవడం చాలా బాధాకరమన్నారు.గత ప్రభుత్వం శిక్షణాకేంద్రానికి కావాల్సిన బిల్డింగు, యంత్రాల ఏర్పాటుకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేసిందన్నారు.నీరాకేంద్రాన్ని ప్రారంభించి గీత కార్మికులకు ఉపాధి అవకాశాలు పెంచాలని కోరారు.ఉచితంగా మోటార్ సైకిల్ ఇవ్వాలన్నారు.గీత కార్మికుల పెన్షన్‌ను రూ.4వేలకు పెంచాలని కోరారు. వృత్తి చేస్తున్న గీత కార్మికుడు సహజ మరణం పొందిన ఐదు లక్షల రూపాయలు వారి కుటుంబానికి వచ్చేలా గీతన్నబీమా పథకం వర్తింపజేయాలనారు. ప్రతి గీత కార్మికుడి కుటుంబానికి రెండు లక్షల రూపాయల సబ్సిడీ రుణం ప్రతి సొసైటికి ఐదెకరాల భూమి కేటాయించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగీర్ కృష్ణయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు దూపటి వెంకటేష్,గాజుల ఆంజనేయులు,నమిలే మహేందర్, అంతటి అశోక్ , జిల్లా నాయకులు మారగోని శ్రీరామ మూర్తి, కొక్కొండ లింగయ్య ,పండాల మైసయ్య, రంగ కొండల్,కొండ అశోక్, బావండ్ల పల్లి బాలరాజు, పులి భిక్షం, ఎర్ర రవీందర్ , సీసా కృష్ణ, ఎరుకల బిక్షపతి, చెరుకు బాలరాజు, మారగోని అశోక్, నిడిగొండ బాలరాజు, కుర్మిండ్ల ఈశ్వర్, మిట్ట శంకరయ్య, పబ్బతి మల్లయ్య, బత్తిని సత్యనారాయణ, బీసు సత్తయ్య, పంజాల నరసయ్య చెరుకు మల్లేష్, పరకాల అంజయ్య పూజారి కుమార స్వామి, పంజాల సైదులు, సూదగాని సత్య రాజయ్య, ఎరుకలి పాపయ్య, బుడిగె భిక్షపతి, బైరి మహేందర్, కూనూరు మహబూబ్ పేట మాజీ సర్పంచులు అబ్బగాని వెంకట్, గాజుల మల్లేష్, మా టూరు కృష్ణమూర్తి, సూదగాని పర్శరాములు, గడ్డమీది రామచందర్, బాధితులు తోట ఆంజనేయులు బొల్లెపల్లి సత్తయ్య, రమేష్, పొన్నగాని సుప్రజ పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు



ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం మేరకు వ్యవసాయ కూలీలకు రూ.12 వేలను ఇవ్వాలని, రైతు ఆత్మీయ భరోసా పథకానికి ఉపాధి హామీని లింక్ చేయకూడదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. సోమవారం గట్టుప్పల మండల కేంద్రంలోని వెల్మ కన్నె గ్రామంలో ప్రజా సంఘాల సభ్యత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు ప్రజా సంఘాల కు మద్దతుగా ఉండి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు భాగంగారైతు భరోసా,రుణమాఫీ రైతు ఖాతాలో జమ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇల్లు లేని వారికి ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు.వ్యవసాయ కూలీల సంఖ్యను తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సరికావని అన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చాపల మారయ్య, టేకుమట్ల కృష్ణ, పర్సనకోని రాములు, శోభ, రేవెల్లి సత్తయ్య, శ్రీరాముల వెంకన్న, దోటి లక్ష్మయ్య పర్సనగోని యాదగిరి, రాములు, కానుగుల మారయ్య , తదితరులు పాల్గొన్నారు.

ఆపద్బాంధవులకు సన్మానం



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి నిత్యం ఆదుకుంటున్న ఆపద్బాంధవు ఫౌండషన్ అధ్యక్షులు పంజాల శశి కుమార్, సభ్యులు ఘన సన్మానం అందుకున్నారు. సుజనయేత్రీ ఫౌండేషన్ వారు. మిర్యాల గూడెం ఎస్ వి పంక్షన్ హాల్ లో నిర్వహించిన .చతుర్ద వార్షిక ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో భాగంగా అవార్డు ప్రధానోత్సవం కార్యక్రమంలో ఆపద్బాంధవు ఫౌండషన్ వారు చేస్తున్న సేవలని గుర్తించి ఉత్తమ అవార్డు శాలువాతో సత్కరించి ఘనంగాసన్మానించారు. ఆపద్బాంధవు ఫౌండషన్ ఉపాధ్యక్షులు పొట్టపంగ గణేశ్,, జనరల్ సెక్రటరీ జక్కలి స్వప్న, జాయింట్ సెక్రటరీ బాజా అరుణ్, ట్రెజరర్ రాంమోజు శ్రీకాంత్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ దుద్దిమెట్ల సాయి, వెంకట్, వినయ్, నిరంజన్ లకు జనయేత్రి ఫౌండషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కారించి అవార్డు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు సంపూర్ణేష్ బాబు. జబర్దస్త్ కామిడీయన్ వాసు, 310 సార్లు రక్తదానం చేసి వరల్డ్ రికార్డు సృష్టించిన డాక్టర్ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



అవంతిపురం గ్రామ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

గ్రామపంచాయతీ నిధులను దుర్వినియోగం చేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామ కార్యదర్శి సోమిరెడ్డి గాయత్రి పై తగు చర్యలు తీసుకోవాలని అవంతిపురం గ్రామ వాసులు సోమవారం నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ నిధులను సొంత ప్రయోజనాలకు వాడుకోవడంతోపాటు అక్రమ లేఔట్లను ప్రోత్సహిస్తూ గ్రామపంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్న పంచాయతీ కార్యదర్శి సోము గాయత్రి విధుల పట్ల పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలోని పలు భూములకు ఇష్టానుసారంగా రిజిస్ట్రేషన్ చేయిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన ట్రాక్టర్, ట్రాలీలకు రిజిస్ట్రేషన్ లైసెన్సును రెన్యువల్ చేయించకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారన్నారు. గ్రామంలో అందుబాటులో ఉండకుండా తనకిష్టమైన సమయంలో గ్రామపంచాయతీకి రావడంతో పాటు సిబ్బందిపై ఒత్తిడికి చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆరోపించారు. తక్షణమే ఉన్నతాధికారులతో విచారణ చేయించి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఆమె పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వల్లపు దాసు సురేష్, నాగరాజు, చిరంజీవి, కుమార్ తదితరులు ఉన్నారు.

రైతు హామీలను అమలు చేయకపోతే ప్రభుత్వాన్ని గద్దె దించుతాం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్నరాజ్

నవతెలంగాణ-నకిరేకల్

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే రైతులు, మహిళలు, అన్ని వర్గాల ప్రజలతో కలిసి ప్రభుత్వాన్ని గద్దె దించుతామని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్నరాజ్ హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలలు గడుస్తున్నా రైతులకు, మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. రైతులకు యువతకు మహిళలకు పెద్దపీట వేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగ నోటిఫికేషన్లు వేయకుండా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియమితమైన ఉద్యోగులకు నియామక పత్రాలను మాత్రమే ఇచ్చిందన్నారు. స్థానిక సంస్థ ఎన్నికలలో గెలుపొందేదుకు కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ పేర్లతో సర్వేలు నిర్వహిస్తుందన్నారు. ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల్లో



గెలుపొందేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. రుణ మాఫీ, రైతు భరోసా ఎగ్గొట్టిన రైతు వ్యతిరేక కాంగ్రెస్ సర్కారుపై బిఆర్ఎస్ జంగ్ సైరన్ మోగించిందన్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ఎండగట్టేందుకు ఈనెల 21న బిఎస్ఆర్ రైతు మహాధర్నా ను నిర్వహిస్తుందన్నారు ఈ కార్యక్రమానికి రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చల్లా కృష్ణారెడ్డి, నాయకులు ఊట్కూరు ఏడుకొండలు, ఎల్లపురెడ్డి సైదిరెడ్డి , నూక సైదులు, చిట్యాల రాజిరెడ్డి, ముప్పిడి యాదయ్య, జి శ్రీనివాస్, మాధగోని అరుణ్ కుమార్, గుండాల మల్లేష్, జమాల్ పాషా, అనంతుల సతీష్, చౌగోని శంకర్, గిద్దె అంజయ్య, మండలం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయాలి



నవతెలంగాణ-డిండి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్, ఎంపీడీఓ లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలు నాయక్ మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, మంజూరు చేయాలని, రైతులందరికీ రైతుబంధు ఇవ్వాలన్నారు. కౌలు రైతులు అందరికీ ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా సంవత్సరానికి రూ.12000 ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చెప్పిన ఆరు గ్యారెంటీలు సక్రమంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు వాన%శీ% నరేందర్ రెడ్డి, దేవరకొండ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ ఎ.టి. కృష్ణ, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాధవరం నర్సింహా రావు, డిండి మాజీ యంపిటిసి రాధిక, బిజెపి దళిత మోర్చా జిల్లా నాయకులు బర్పటి కొండల్, బిజెపి గిరిజన మోర్చా అసెంబ్లీ కన్వీనర్ వద్యా బిక్షపతి జాదవ్, బిజెపి మండల ఉపాధ్యక్షులు, కుంభం రామకృష్ణ గారు, బిజెవైఎం డిండి మండల అధ్యక్షులు మేళ్ల సాయికుమార్, కందుకూరు మాజీ ఉపసర్పంచ్ ముడి శ్రీకాంత్, డిండి టౌన్ అధ్యక్షులు గాయాల రాఘవేందర్ గారు, రేణయ్య, విజయ్, గెలవయ్య, సాయి, నగేష్, రమేష్, సుధాకర్, శ్రీను, శేఖర్, ఆంజనేయులు, యాదగిరి, రవి, శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్, ప్రేమ్, చంటి తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలి

నవతెలంగాణ-చండూరు

అర్హులైన లబ్దిదారులను గుర్తించి పారదర్శకంగా ఎంపిక చేయాలని చండూరు ఎంపీడీవో రాంరెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో వచ్చిన ధరఖాస్తుల ఆధారంగా నిజమైన లబ్దిదారులను గుర్తించాడానికి గ్రామాలల్లో ఈనెల 21తేది నుండి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించాలని, గ్రామసభల్లో ప్రజలందరి ముందు అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయాలన్నారు. ఈ ఎంపిక పారదర్శకంగా ఉండేలా చూడాలని అధికారులను కోరారు. ప్రజాపాలనలో ధరఖాస్తు చేసుకున్న పేర్లు రానివారు గ్రామసభల్లో మరోసారి ధరఖాస్తు చేసుకునేల చూడాలన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు అధికారులను కేటాయించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దశరథ,ఎఓ చంద్రిక,ఎపిఓ శ్రీనివాసులు, ఎపిఎం ఎరుకొండ పుల్లయ్య,పంచాయతి కార్యదర్శులు, ఏఈఓలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రాజపేట మండలంలో జిల్లా విద్యాశాఖాధికారి ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలో సోమవారం జిల్లా విద్యాశాఖాధికారి కె. సత్యనారాయణ చల్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను, దూది వెంకటాపురం ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మూడు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరీక్షించి, సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ తీసుకున్నారు. కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, వారికి నాణ్యమైన విద్యను అందిం చాలని, విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించారు. ప్రతిరోజు చివరి పిరియడ్ లో వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులను, తెలివైన విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్. స్కాలర్‌షిప్



సాధనకు తరగతులను నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అభినందించారు.చల్లూరు ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీని అభినందించారు.చల్లూరు ఉన్నత పాఠశాలలో రికార్డులను పరిశీలించి స్టాఫ్ మీటింగ్ ఏర్పాటు చేసి ప్రధానోపాధ్యాయురాలు వసంత ద్వారా వివరాల అడిగి తెలుసుకుని అభినందించారు.దూదివెంకటాపురం ఉన్నత పాఠశాలలో వివరాలను ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి ద్వారా వివరాలు అడిగి తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు.విద్యార్థులు ప్రతిరోజు వేకువ జామున లేచి చదువుకోవాలని కోరారు.

సంత్ సేవాలాల్ భవన్‌కు భూమి కేటాయించాలని వినతి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలకేంద్రంలో శ్రీ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ మందిర్ నిర్మాణానికి రెండెకరాల భూమి కేటాయించాలని బంజారా సేవ సంఘం జిల్లా అధ్యక్షులు కరంటోతు భిక్షపతినాయక్,కాంగ్రెస్ మండల నాయకులు కరెంటోతు శ్రీరామ్‌నాయక్ సోమవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.గతంలో సేవాలాల్ జయంతి సందర్భంగా మందిరం,బంజారా భవన్‌కు భూమి కేటాయిస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యేకు గుర్తు చేశారు.మండల లో 28 తండాలు.15000 వేల లంబాడీ జనాభా ఉందని సేవాలాల్ గుడికి,బంజారా భవన్‌కు భూమి కేటాయింపు చేయాలనీ ఎమ్మెల్యే ను కోరారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి భూమి కేటాయింపునకు చర్యలు తీసుకోవలని కోరారు.లెటర్ రాశారు.వినతిపత్రం అందజేసిన వారిలో పలువురు బంజారా నాయకులు ఉన్నారు.



సొసైటీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలి

- జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు

నవతెలంగాణ భువనగిరి కలెక్టరేట్



తెలంగాణ రాష్ట్రంలో కొత్త జిల్లాల ప్రాతిపదికన గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్లు ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా సొసైటీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం భువనగిరిలోని వృత్తిదారుల కార్యాలయంలో జీఎంపీఎస్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం దయ్యాల నర్సింహ అధ్యక్షతన నిర్వహించగా, ఆయన హాజరై, మాట్లాడారు. సొసైటీలకు ఎన్నికలు,రెండవ విడత గొర్రెల పంపిణీ,ఉచిత వైద్యం,గొర్రెల బీమా,గొర్రెల కాపరులకు ఎక్స్‌గ్రేషియా,ఫింఛన్లు మొదలైన గొర్రెల పెంపకందారుల సమస్యల పరిష్కారానికై రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఆందోళన పోరాట కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.జిల్లా పశుసంవర్ధక శాఖ, సహకారసంఘం అధికారులు వెంటనే జోక్యం చేసుకొని ప్రభుత్వ ఖర్చులతో ఓటర్ల జాబితా తయారుచేసి ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం,సహాయ కార్యదర్శి ఎల్లాంల సత్యనారాయణ, బుగ్గ చంద్రమౌళి,కొండె శ్రీశైలం మద్దెపురం బాలనర్సింహ పాల్గొన్నారు.

కలెక్టరేట్‌కు కదిలిన గీతవృత్తిదారులు

నవతెలంగాణ-రామన్నపేట



కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న కల్లుగీత కార్మికుల కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి రామన్నపేట మండలం నుండి సోమవారం గీత కార్మికులు కదలి వెళ్లారు.ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు, మండల కార్యదర్శి పులిభిక్షం మాట్లాడుతూ గీత కార్మికులకు ప్రమాద నివారణకు కంట మహేశ్వర రక్షణకవచం వృత్తి చేసే వారందరికీ ఇవ్వాలన్నారు. గీత కార్మికులకు ద్విచక్ర వాహనాలు అందివ్వాలని, ప్రమాద బాధితులకు పెండింగ్ ఎక్స్‌గ్రేషియా డబ్బులు వెంటనే చెల్లించి ఎన్నికల హామీ ప్రకారం రూ.10 లక్షలు పెంచాలని కోరారు. ముట్టడికి తరలివెళ్లిన వారిలో గీతకార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యులు ఎర్ర రవీందర్, కూనూరు మల్లేశం, నాయకులు పల్లెసత్యం, పబ్బు వెంకన్న, గంగాదేవి ఆంజనేయులు, గడ్డమీద సత్తయ్య, పప్పు శేఖర్, పబ్బు మల్లయ్య, బోయపల్లి ప్రవీణ్‌కుమార్, కునూరుఅశోక్ తదితరులు ఉన్నారు.

అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-అడ్డగూడూరు



అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. అడ్డగూడూర్ మండలపరిధిలో ధర్మారం గ్రామంలో సోమవారం ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులతో 12 లక్షల వ్యయంతో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు.అంగన్వాడ కేంద్రాల నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రతి మండలాన్ని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ మధురమ్మ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్, మోత్కూర్ వ్యవసాయ కమిటీ వైస్‌చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి, ఇటికాల చిరంజీవి, నిమ్మనగోని జోజి , బాలెంల సైదులు,కత్తుల రమేష్, లాదినేని పూర్ణచందర్, కప్పలనర్సింహ, ముత్తయ్య, నాగయ్య, చంద్రయ్య, కొమురయ్య, యాదయ్య, నాగయ్య, వెంకన్న, నర్సింహారావు, సైదులు, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

గోపాల్ ఆశయాలను సాధిస్తాం

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు శ్రీరాముల గోపాలు ఆశయాలను కొనసాగిస్తామని ఆ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతకాయల నర్సింహ అన్నారు.ఆదివారంరాత్రి మండలంలోని వాయిల్లపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీరాముల గోపాల్ 12వ వర్ధంతిసభలో ఆయన మాట్లాడారు.శ్రీరాములగోపాల్ ఈ ప్రాంతంలో గీతకార్మికుల సంక్షేమం కోసం అనేక పోరాటాలు నిర్వహించారని కొనియాడారు.గ్రామంలో ఇండ్లు, స్థలాలు లేని పేదల పక్షాన ఆయన నిరంతర పోరాటం చేశారన్నారు.అనేకమందికి ఇండ్ల, స్థలాల పట్టాలు పంపిణీ చేయించినట్లు గుర్తు చేశారు.అంతకుముందు ఆయన స్మారక స్థూపంపై జెండా ఎగురవేశారు.పలువురు నాయకులు పూలమాలలతో నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కార్యదర్శి కుక్కలఅంజయ్య, బీఆర్ఎస్‌మండల మాజీ అధ్యక్షులు శ్రీరాముల నర్సింహ, కుటుంబసభ్యులు శ్రీరాములు లింగస్వామి, వెంకన్న, ముత్తమ్మ, శోభ, జ్యోతి సీపీఐ(ఎం) నాయకులు చింతకాయలలింగస్వామి, చింతకాయల నర్సింహ, చింతకాయల సత్తయ్య, కోల పుల్లయ్య ఎంపల్ల మారయ్య, పొదిల్ల నర్సింహ, పర్సనబోయిన అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బీబీనగర్



ఈనెల 25 నుండి 28 వరకు పారిశ్రామికకేంద్రమైన రంగారెడ్డిలో జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మహాసభ కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గాడిశ్రీనివాస్, నాయకులు సతీష్, దేవేందర్‌రెడ్డి, శ్రావణ్ ,రమేష్, రాజు, నవీన్, బాలరాజ్ ,మల్లేష్, శీను, ఐలయ్య ,ఎల్లారెడ్డి, బసవయ్య ,తదితరులు పాల్గొన్నారు.

పత్రికలు అన్యాయాలపై గొంతు ఎత్తాలి

- నవతెలంగాణ కోర్టు క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సీనియర్ సివిల్ జడ్జి సురేష్,జూనియర్ సివిల్ జడ్జి భవ్య

నవతెలంగాణ-కోదాడటౌన్



నేటి పోటీ ప్రపంచంలో వార్తలు వాస్తవంగా ఉండాలని,వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోదాడ సివిల్ జడ్జి కే.సురేష్‌కుమార్, జూనియర్ సివిల్ జడ్జి భవ్య అన్నారు.కోర్టులో నవ తెలంగాణ క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు.పత్రికలు విలువలు పాటిస్తూ అన్యాయాలకు గురవుతున్న వారి గొంతుకలుగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐలూ జిల్లా నాయకులు, న్యాయవాది ఉయ్యాల నరసయ్య, ఆలోచన ఫౌండేషన్ చైర్మెన్ ములుగురి నాగరాజు,నవతెలంగాణ రిపోర్టర్ సోమపంగు గణేష్,పురుషోత్తం పాల్గొన్నారు.

గ్రామ సభలు పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్(రెవెన్యూ) జి.వీరారెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాల గ్రామసభలను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వీరారెడ్డి, చౌటుప్పల్ డివిజనల్ ఆర్డీవో వి.శేఖర్‌రెడ్డి సూచించారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో ప్రభుత్వ పథకాలకు సంబంధించిన విషయాలను ప్రజలకు వివరణత్మకంగా తెలియజేయాలని ఆదేశించారు. నిజమైన లబ్దిదారులకు నష్టం జరగకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో భూక్యా యాకూబ్‌నాయక్, ఏపీ ఆర్ గాలయ్య, వ్యవసాయ శాఖ అధికారి అజీమ్‌ఖాన్, గ్రామీణ నీటిపారుదల శాఖ ఇంజనీరు రాఘవ, ఎంపీఓ అలీ, రోహిణి, ఇన్‌స్పెక్టర్ శోభారాణి, రాజేశ్వర్, సర్వేయర్ సోనీ, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన ఉపాధ్యాయురాలికి సన్మానం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



మండలంలోని పోర్లగడ్డ తండాకు చెందిన కొర్ర చందన గురుకుల పీజీటీ ఉద్యోగానికి ఎంపికైంది.బంజారా ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన కొర్ర చందనను అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ప్రేమ్‌సింగ్, డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ సురేష్‌నాయక్, అసోసియేషన్ సభ్యులు వాంకుడోత్ భాన్సీలాల్, ఆంగోతు శంకర్‌నాయక్, లచ్చిరాంనాయక్, కొర్ర జగ్రామ్, బద్యానాయక్ పాల్గొన్నారు.

నరసింహ మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటు

నవతెలంగాణ-చండూరు



సీపీఐ(ఎం) గట్టుపల్ టౌన్ శాఖ, సీనియర్ పార్టీ సభ్యులు గీత కార్మిక సంఘం నాయకులు బోడిగా నరసింహ మృతి పార్టీకి తీరనిలోటు అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. సోమవారం ఆయన కుటుంబాన్ని పరామర్శించి పార్టీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసింహ సేవలను కొనియాడారు. గట్టుపల్ లో కృష్ణమూర్తి పంతులు మృతి పట్ల సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గట్టుప్పల మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, పెదగాని నరసింహ, కర్నాటి వెంకటేశం, మూసుకు బుచ్చిరెడ్డి, పి గోపాల్ రెడ్డి, విశ్వనాథ చారి, కర్నాటి యాదయ్య, భీమగాని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికి నోచుకోని రవీంద్రనగర్

- రేషన్‌షాప్, అంగన్‌వాడీ లేక ఇబ్బందులు
- తాగునీరు, విద్యుద్దీపాలు లేక అవస్థలు
- కులగణనలోనూ వివక్ష
- ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహించిన వార్డులోనే ఈ దుస్థితి



నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణానికి శివారు ప్రాంతంలో ఉన్న రవీంద్రనగర్ సంక్షేమానికి నోచుకోవడం లేదు. ఆ కాలనీ విస్తరిస్తున్నప్పటికీ కనీస సౌకర్యాలు లేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నార్కట్‌పల్లి- అద్దంకి బైపాస్‌రోడ్డుకు అవతల ఈ కాలనీ ఉండడంతో ఇక్కడి సమస్యలను పరిష్కరించడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు అలసత్వం వహిస్తున్నారు. 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బత్తుల లక్ష్మారెడ్డి అత్యధిక మెజారిటీతో కౌన్సిలర్‌గా గెలిచారు. 3 ఏండ్ల పాటు కౌన్సిలర్‌గా కొనసాగిన ఆయన 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచారు. ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహించిన ఈ అవార్డులో కనీస సదుపాయాలు లేక కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణనలో కూడా వివక్ష చూపారు. ఆ కాలనీలో సుమారు 150 నుంచి 200 ఇండ్లకు కులగణన చేయకుండా వదిలేసారు. కాలనీ ప్రజలు తమ కుటుంబాలకు కులగణన ఎప్పుడు చేస్తారని అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయింది. కౌన్సిలర్ ఎమ్మెల్యే కావడంతో కౌన్సిలర్ పదవికి రాజీనామా చేశారు. గత రెండు సంవత్సరాలుగా ఈ వార్డుకు ప్రజాప్రతినిధి లేకపోవడంతో పట్టించుకునే వారే లేకపోయారు. దీంతో కాలనీ ప్రజలు ఆందోళన చేసేందుకు సిద్ధమవుతున్నారు. తాజాగా సోమవారం కాలనీలో నిరసన తెలిపారు.

కులగణనలోనూ వివక్ష...

పట్టణం మొత్తం కుల గణన చేసినప్పటికీ రవీంద్రనగర్‌లో మాత్రం సగం వార్డుకు కూడా చేయలేదు. వార్డు నందిపాడులోని నంది నుంచి నార్కట్‌పల్లి-అద్దంకి హైవేను ఆనుకొని రైల్వేస్టేషన్‌కు వెళ్లేదారి ఎన్ఎస్పీ కాల్వ అవతల చిల్లాపురం రోడ్డు వరకు ఒక వార్డు ఉంది. సుమారు 900 నుంచి 1000 ఇండ్లు ఉన్నాయి. దీనికితోడు రోజురోజుకు అక్కడ ఇండ్ల నిర్మాణాలు పెరుగుతున్నాయి. కానీ కులగణనలో మాత్రం సగం కూడా చేయలేదు. తమకు అందుబాటులో ఉన్న ఇండ్లలో మాత్రమే కులగణన చేసి సుమారు 150 నుంచి 200 ఇండ్లలో కులగణన చేయకుండా వదిలేశారు.కులగణన చేయాలని పలుమార్లు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయింది. దీనికి తోడు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల సర్వే కూడా నోచుకోలేదు.

రేషన్‌షాపు, అంగన్‌వాడీ కేంద్రం లేక ఇబ్బందులు

కాలనీలో 1500 నుంచి 2వేల వరకు ఓటర్లు ఉన్నారు. ఈ కాలనీ రోజురోజుకు విస్తరిస్తున్నప్పటికీ దానికి అవసరమైన రేషన్‌షాపు, అంగన్‌వాడీ కేంద్రం లేకపోవడంతో కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ కాలనీలో ఉన్న వందలాది కుటుంబాలు నందిపాడులో ఉన్న రేషన్‌షాపుకు వెళ్లి సరుకులు తెచ్చుకుంటున్నారు. దీని కోసం రెండు కిలోమీటర్లు నడిచి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రతినెలా ఇదే దుస్థితి నెలకొనడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాలులేకపోవడంతో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు దూర ప్రాంతాల్లో ఉన్న కేంద్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. అంత దూరం వెళ్లలేక కొందరు కేంద్రాల్లో పేర్లను నమోదు చేసుకోలేక ప్రభుత్వం అందించే సౌకర్యాలు పొందలేకపోతున్నారు.

తాగునీటి కోసం ఇబ్బందులు... మట్టిరోడ్డుపైనే ప్రయాణం

రవీంద్రనగర్ కాలనీలో బైపాస్ రోడ్డు నుంచి చిల్లాపురంకు వెళ్లే రోడ్డు వరకు గత ప్రభుత్వంలో సీసీ రోడ్డు ఏర్పాటు చేశారు. ఈ రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆయా వీధుల్లో రోడ్లు లేక మట్టిరోడ్డుపైనే ప్రయాణం చేయాల్సి వస్తుంది. మట్టిరోడ్డు కూడా కంకర తేలి గుంతల మయంగా ఉండడంతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. అంతేకాకుండా రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరిగి విష పురుగులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా డ్రైనేజీ లేకపోవడంతో మురుగునీరు రోడ్లపైకి వచ్చి చేరుతుంది. దీని కారణంగా కాలనీ ప్రజల మధ్య గొడవలు జరుగుతున్నాయి.



కులగణన చేయలేదు... వేణుధర్‌రెడ్డి (రవీంద్రనగర్)



నేను గత 20 సంవత్సరాలుగా ఇక్కడే నివాసం ఉంటున్నా. ప్రభుత్వం మా కుటుంబానికి కులగణన చేయలేదు. ఎన్నిసార్లు అడిగినా అధికారుల నుంచి స్పందన లేదు. కనీసం ఇందిరమ్మ, రేషన్‌కార్డుల సర్వే కూడా చేయలేదు. మా వార్డులో మంచినీరు వీధి దీపాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. రాత్రి వేళలో వీధి దీపాలు లేకపోవడంతో చీకటిలోనే కాలం నిలదీస్తున్నాం

మౌలిక వసతుల్లేక ఇబ్బందులు ... ఊర్మిల (రవీంద్రనగర్)



నేను 15 ఏండ్లుగా ఇక్కడే నివాసం ఉంటున్నా. మా కాలనీలో మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. రోడ్లు, వీధిదీపాలు లేవు. మంచినీరు అందక కొనుక్కోని తాగాల్సిన పరిస్థితి ఉంది. కులగణననే కాదు ఏ సర్వే కూడా మా ఇండ్లకు చేయలేదు. మా వార్డుకు కౌన్సిలర్ లేకపోవడంతో ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా మాకు అందడం లేదు.

సర్వే చేశాం... ఎండి.యూసుఫ్ (మున్సిపల్ కమిషనర్)

రవీంద్రనగర్‌లో కులగణన చేశాం. ఆ వార్డులో 714 ఇండ్లకు సర్వే చేసి ఆన్‌లైన్ చేశాం. సమస్యలను తెలుసుకునేందుకు అనేకమార్లు ఆ వార్డుకు వెళ్లే కాలనీ ప్రజలు మాపై ఎగబడ్డారు. దీంతో మేము వెనక్కి తిరుగొచ్చాం. మౌలిక వసతులపై మా దృష్టికి రాలేదు.

రూ.900 కోట్లతో ఏఎంఆర్పీ ప్రధాన కాలువ డిస్ట్రిబ్యూటరీ కాలువల లైనింగ్ పనులు

- ఫ్లై ఓవర్ నిర్మాణం లేదు
- కొత్తగా 40 లక్షల రేషన్ కార్డులు
- సమాజంలో ఉన్నత స్థానం సాధించేందుకు కష్టపడి చదవాలి



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్గొండ జిల్లా అభివృద్ధిలో భాగంగా త్వరలోనే రూ.900 కోట్లతో ఏఎంఆర్పీ ప్రధాన కాలువ, డిస్ట్రిబ్యూటరీ కాలువల లైనింగ్ పనులు చేపట్టనున్నట్లు రాష్ట్ర రోడ్లు ,భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. సోమవారం నల్లగొండ జిల్లా కనగల్ మండలం ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ దేవాలయ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కనగల్ మండలం, ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. కనగల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు .పాఠశాలలో ఉన్న సౌకర్యాలు, చదువు ఇతర విషయాలను అడిగి తెలుసుకున్నారు. కనగల్ మండలం, తిమ్మన్నగూడెం వద్ద ఆర్ అండ్ బి సాగర్ రోడ్డు నుండి కనగల్ వయా తిమ్మన్నగూడెం వరకు 14 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించి పటిష్టపరచనున్న ఆర్ అండ్ బి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం తిప్పర్తి మండలంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు ,శంకుస్థాపన చేశారు. పజ్జూరులో పీఏసీఎస్ భవనాన్ని ప్రారంభించారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ ను ప్రారంభించారు.అనంతరం పిఎసిఎస్ గోడౌన్ ప్రారంభించారు. నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే డిసిసిబి నూతన భవనాన్ని ప్రారంభించారు.

ఫ్లై ఓవర్ నిర్మాణం లేదు

అనంతరం మంత్రి మీడియా ప్రతినిధుల తో మాట్లాడుతూ... అర్వపల్లి -దానం చెర్ల రహదారిపై అర్వపల్లి వద్ద ఫ్లైఓవర్ కోసం భూములు పోతున్నాయని అపోహలను సృష్టిస్తున్నారని ,ఇది ఎంత మాత్రం నిజం కాదని తెలిపారు. కనగల్ జంక్షన్ అభివృద్ధి చేసినట్లుగానే అర్వ పల్లి జంక్షన్ వద్ద ప్రమాదాల నివారణకు జంక్షన్ అభివృద్ధి పనులు మాత్రమే చేపట్టేందుకు సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు.

కొత్తగా 40 లక్షల రేషన్ కార్డులు

గత ప్రభుత్వం 10 ఏళ్ల నుండి నుండి ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వలేదని ,ఇప్పుడు తమ ప్రభుత్వం కొత్తగా 40 లక్షల రేషన్ కార్డులు ఇవ్వనున్నదని, ఈ నెల 27 నుండి రేషన్ కార్డులతో పాటు ,ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వనున్నామని, పాత రేషన్ కార్డులు అలాగే కొనసాగుతాయని, కొత్త కార్డులు 40 లక్షలు ఇవ్వనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.

రైతుల సంక్షేమానికి కృషి

దేశానికి రైతు వెన్నెముక అన్నది నిజం చేసి రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వం తమదేనని మంత్రి అన్నారు. ఈనెల తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏకకాలంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేశామని ,రెండు లక్షల కన్నా పైనున్న రైతుల రుణాలు కూడా మాఫీ చేస్తున్నామని, 26 నుండి ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలు అమలు చేయనున్నదని చెప్పారు. గ్రామసభలు నిర్వహించి గ్రామసభల్లోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. తిప్పర్తి జంక్షన్ అభివృద్ధికి తొమ్మిది కోట్లు ఖర్చు చేయనున్నామని అన్నారు.

ధర్వేపురం రేణుక ఎల్లమ్మ నూతన పాలకమండలి చైర్మెన్‌గా వెంకట్ రెడ్డి, డైరెక్టర్లు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓఓ వై అశోక్ రెడ్డి , ఆర్ అండ్ బి డిప్యూటీ ఇంజనీర్ గణేష్, కనగల్ తహసిల్దార్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా సర్వే చేపట్టాలి

- ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి అనితా రామచంద్రన్



నవతెలంగాణ-బీబీనగర్


రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కొరకు అర్హులైన నిరుపేదలకు అందేలా పారదర్శకంగా సర్వే చేపట్టాలని ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి అనితా రామచంద్రన్ అన్నారు.సోమవారం బీబీనగర్ మండలంలోని మహదేవ్‌పూర్, మక్త అనంతారం గ్రామాలలో రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, సర్వే పనితీరును కలెక్టర్ హనుమంతరావుతో కలిసి పరిశీలించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నీటితో చెరువు మునిగి ఉన్న భూములకు రైతు భరోసా వర్తింపజేయకూడదన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి మార్గదర్శకంగా లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ జరగాలని అధికారులకు సూచించారు. రేషన్ కార్డు దారిద్రరేఖకు దిగవనున్న పేద కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, తహసీల్దార్ శ్రీధర్, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, సివిల్ సప్లై అధికారి వనజాత, మండల ప్రత్యేకఅధికారి సుహాసిని, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చు

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఈ నెల 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో అర్హులై ఉండి జాబితాలో లేని వారు దరఖాస్తు చేసుకోవచ్చని, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు.సోమవారం రోజు మినీ మీటింగ్‌హాలులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) పై ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలను కచ్చితంగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని,గ్రామ సభలకు అధికారులందరు విస్తృత ఏర్పాట్లు చేయాలని,అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం అని,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలన్నారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



అర్హులందరికీ సంక్షేమపథకాలు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య



నవతెలంగాణ-రామన్నపేట

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమపథకాలు అర్హులైన పేదలందరికి రాజకీయాలకతీతంగా అందించాలని, గ్రామసభల ద్వారా పారదర్శకంగా ఎంపిక చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు.మండలంలోని కొమ్మాయిగూడెం, పల్లివాడ గ్రామాల్లో ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించి, ప్రజా సమస్యల అధ్యయనం చేశారు. పంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధి, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలిస్తానని చెప్పి అనేక షరతులు పెట్టడంతో అనేకమంది పేదలు అర్హత కోల్పోతున్నారన్నారు. ఉపాధి పనిదినాలు ఉండాలని, ఖాతా పుస్తకం ఉండాలని కొర్రీలు పెట్టి భూమి లేని పేదలకు పథకాన్ని దూరం చేయడం సరికాదన్నారు. లిస్టుల్లో అర్హులైన వారి పేర్లు లేకుండా ఆర్థిక స్థితి కలిగిన వారి పేర్లు ఉన్నాయని, దరఖాస్తు చేసుకున్న ప్రతీ పేద కుటుంబానికి రేషన్ కార్డు అందివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి నగేష్, కొమ్మాయిగూడెం, పల్లివాడ శాఖ కార్యదర్శులు శానాగొండ వెంకటేశ్వర్లు, పావిరాల మత్యగిరి, నాయకులు ఎర్ర రవీందర్, ఎర్ర కాటమయ్య,దండిగ నర్సింహా, బైకాని నర్సింహా, కల్లూరి జంగయ్య,సాగర్ల శేఖర్, పొట్లచెరువు నాగయ్య, ఆకిటి శ్రీను, గుణగంటి మల్లేశం, శానకొండ రాము, బాణాల నవీన్ రెడ్డి,గట్టు నర్సింహా, గట్టు ఉపేందర్, జల్లల నాగరాజు, శానగొండ వెంకన్న, దవనూరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సమస్యలను పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



మండలంలోని చిన్న కొండూరు గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ డిమాండ్ చేశారు.సోమవారం గ్రామంలో నెలకొన్న సమస్యలపై నిరాహార దీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదవుతున్నా ఇచ్చిన హామీలు నేటి వరకు అమలు కాలేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు రైతులకు రూ.15,000 రైతు భరోసా ఇస్తానని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదని,ఇప్పుడు రూ.12,000 ఇస్తానని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.గ్రామంలో అధికారుల పాలన పెట్టి గ్రామాలలో ఎక్కడ సమస్యలు అక్కడే ఉండిపోయాయన్నారు. గ్రామ సమస్యలను పట్టించుకునేనాథుడే కరువయ్యాడన్నారు.స్థానిక పరిశ్రమలలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే,ఎంపీ గ్రామాలను అన్నిటిని పర్యటించి గ్రామ సమస్యలు తెలుసుకొని గ్రామంలో ఉన్న సమస్యల గుర్తించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు .రేషన్ కార్డులు, పింఛన్లు, గృహజ్యోతి, నిరుద్యోగ భృతి, విద్యార్థులకు 18 ఏండ్లు నిండిన వారికి ఎలక్ట్రిక్ స్కూటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి శాఖ కార్యదర్శి చింతల సుదర్శన్ అధ్యక్షత వహించారు. అనంతరం గ్రామ సమస్యలపై వినతిపత్రం గ్రామపంచాయతీ కార్యదర్శికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజుగౌడ్,బూరుగు కృష్ణారెడ్డి, మండల కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, చెరుకు లక్ష్మమ్మ, పార్టీ సీనియర్ నాయకులు ఎలక రాజు, యాదగిరి, చింతపల్లి నరసింహారెడ్డి, ఎస్‌కె.ఇబ్రహీం, ఘర్ష నరసింహ, తూర్పునూరు జంగయ్య, చెరుకు రమేష్, గడగోట్టి జంగయ్య, చెక్క శ్రీనివాస్, మాంద్ర కోటయ్య, అవనగంటి అచ్చయ్య, చెరుకు సురేష్,పర్వతాలు,ఇస్తారి పాపయ్య, చిమకండ్ల శ్రీరాములు ,తీగుల శ్రీనివాస్, ప్రసాద్ కృష్ణ, బక్కరాములు, బక్క యాదయ్య, అవనగంటి యాదయ్య, చీమకాండ్ల రేణుక, నత్తి పుష్పమ్మ, చీమకండ్ల నిర్మల, డొప్ప పారిజాత, నెల్లె పారిజాత, డొప్ప కిష్టమ్మ పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మెన్లకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపల్ చైర్మెన్ పదవులకు నేరుగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు కోరారు.సోమవారం మున్సిపల్ చాంబర్స్ కార్యాలయం హైదరాబాదులో కార్యవర్గ సమావేశం నిర్వహించారు.అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు.చైర్మెన్, మేయర్ పదవులకు నేరుగా ఎన్నికలు నిర్వహించడం వల్ల మెరుగైన అభివృద్ధిని, సమర్థంగా విధులు నిర్వహించే అవకాశం ఉందని తెలిపారు.రాజీవ్‌గాంధీ,స్థానిక సంస్థలను బలోపేతం చేయాలనే సంకల్పంతో 73,74వ రాజ్యాంగ సవరణ చేస్తే దానిక తూట్లు పోడిచే విధంగా గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పురపాలక, పంచాయతీ రాజ్ నూతన చట్టాలను తీసుకువచ్చి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో 11 ఏండ్లుగా పేరుకుపోయిన టీడీఎస్‌ను సుమారు రూ.2700,కోట్ల విడుదల చేసి ప్రజాపాలనకు దిక్సూచిగా నిలిచారన్నారు. ఈ నిధుల విడుదల పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తు సీఎంకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సమావేశంలో చాంబర్స్ ప్రతినిధులు అల్లపల్లి నరసింహ,శాగంటి అనసూయ తదితరులు పాల్గొన్నారు.

మౌలికవసతుల కల్పనకు కృషి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీ అన్నారు.సోమవారం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్‌నాయక్ ఆధ్వర్యంలో మంచినీటి ఎద్దడిపై ప్రజలకు ఇబ్బందులకు కలగకుండా మున్సిపల్ కౌన్సిల్ సాధారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మంచినీటి ఎద్దడి కలగకుండా ముందస్తు ప్రణాళికలో భాగంగా నూతన మోటార్లకు రూ.5.00 లక్షలు, వాటర్ పైపులైన్ల రిపేర్లకు రూ.5.00 లక్షలు, అవసరమైన చోట్లలో నూతన బోరు బావులు వేసి మోటర్లుఫ్ ఏర్పాటు చేయుటకు రూ.10.00 లక్షలు, సానిటేషన్ నిర్వహణకు రూ.15.00 లక్షలు, శ్మశానవాటికలలో మౌలికవసతులు కల్పించేందుకు రూ.10లక్షలు, డ్రయినేజీ నిర్మాణానికి రూ.15.00 లక్షలతో పనులు చేపట్టుటకు కౌన్సిల్ ఆమోదించనైనదన్నారు.ఈ సమావేశంలో సమావేశములో వైస్ చైర్మెన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు కొంగరికృష్ణ, పెద్దల చక్రపాణి , కర్నాటి రవీంధర్ గుండుమధు, సామల మల్లారెడ్డి, భోగ భానుమతి మోటే రజిత కూడికల అఖిలా దేవరాయకుమార్, కో ఆప్షన్ సభ్యులు జల్ది నర్సింహా, సయ్యద్ అజ్జర్, నూస్రత్ సుల్తానా, మేనేజర్ నిర్మలా సీ.అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, వార్డు అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

21 నుంచి 24 వరకు గ్రామ ప్రత్యేక సభలు

జెడ్పీ సీఈవో ఎస్ శోభారాణి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలో ఈ నెల 21 నుండి 24వ తేదీ వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలు అయిన ఆత్మీయ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు ఇండ్ల కోసం ప్రత్యేక గ్రామసభలు నిర్వహించనున్నట్లు జెడ్పీ సీఈఓ ఎస్.శోభారాణి తెలిపారు.సోమవారం ఆమె గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామసభల్లో నాలుగు పథకాలకు సంబంధించిన జాబితాలను చదివి వినిపించాలన్నారు.ఇంకా అర్హులు ఉంటే దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు.ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఇన్‌చార్జి తహసీల్దార్ కల్యాణ్, ఎంపీఓ దినాకర్, గ్రామ ప్రత్యేకఅధికారులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that is proposing to mortgage her owned schedule mentioned property of **Sri. Payill Laxman S/o Ramesh, R/O H.NO 3-129/1, Ramachandranagar, Village,Chilkuru,Revenue Mandal, Suryapet District** in favour of Shriram Finance Ltd., Huzurnagar Branch towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim/charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

All that S.No.1232 and H.No.3-129/1 admeasuring 281.34 Sq. Yards Equalent to 235.2 Sq. Mts. with 665 Sq. Fts. RCC Roofing Situated at Block No.3Ramachandra Nagar Grampanchayath and Chilukuru Revenue Limits, Chilukuru Revenue Mandal, Suryapet District is bounded as under :-

NORTH: Grampanchayath Road.
South Paili Ramesh (Donor) Land.
EAST: Paili Suresh House.
WEST: Paili Ramaiah House.

(Y.CHANDRA SEKHAR REDDY)
ADVOCATE

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు సూర్యాపేట సముఖమున
ఐ.ఏ నెం 338/2023
లో
ఓ.యస్. నెం. 9/2018

మధ్యలో:-
గుండా జ్యోత్స్న తరఫున ఆమె జి.పి.ఎ గుండా వెంకన్న
పిటిషనర్/ప్లయింటిఫ్
మరియు
మోర సైదులు (సిన్స్‌డిసీజ్డ్)
మరియు
ఇతరులు రెస్పాండెంట్స్/ డిఫెండెంట్స్

రెస్పాండెంట్ నెం॥ 4 బైరి ఇందిర భర్త శ్రీను వయసు 38 సం॥ నివాసం నామరం గ్రామం మోతే మండలం సూర్యాపేట జిల్లా రెస్పాండెంట్ నెం.5 యం కనకమహాలక్ష్మి భర్త యాదగిరి వయసు 32 సం॥ వృత్తి గృహిణి నివాసం తిరుమలగిరి టౌన్ మరియు మండలం సూర్యాపేట జిల్లా.

పైన పిటిషనర్ మీ తండ్రి గారైన మోర సైదులు మరణించినందున మిమ్ములను ఈ కేసు చేర్చుటకు పిటిషన్ వేసినారు. కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ నోటీసులు ఇవ్వనైనది. కోర్టు వాయిదా **తేది 07.02.2025** ఉదయం 10:30 ని॥ కలదు మీరు ఆ తేదీ న ప్రత్యక్షంగా లేదా న్యాయవాది ద్వారా గాని మీ రాతపూర్వక మైన అభ్యంతరము లు తెలియజేయగలరు.లేనియెడల కోర్టు వారు మీ పరోక్షంలో తీర్పు ఇవ్వగలరు.

॥ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం॥
23.01.2025
సూర్యాపేట

ఇట్లు
రఘుపతి రెడ్డి న్యాయవాది
సూర్యపేట,జె.జె.నగర్
సెల్:9396812280

THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE: AT RAMANNAPET
O.S. NO.134 OF 2024

Between:
1.Kandagatla Bhargavi W/o. Late Chakrapani aged about 47 years
2.Kandagatla Nithya D/o. Late Chakrapani aged about 24 years
3.Kandagatla Hima D/o. Late Chakrapani aged about 22 years
4.Kandagatla Ganesh S/o.Late Chakrapani aged about 20 years
All are R/o.Sai Nagar Colony, Pochampally Town & Mandal Yadadri Bhuvanagiri District
....Plaintiffs
and
1.The Tahsildar, Bhudan Pochampally Mandal,Yadadri Bhuvanagiri District
2.To whomsoever it may concern
3. Vanam Krishna S/o. Late Kondaiah, aged about 62 years R/o.RamNagar Colony, Pochampally Town & Mandal Yadadri Bhongir District
....Defendants

To
Whomsoever it may concern

NOTICE

General public is hereby informed that the above named plaintiffs filed the above suit for declare them as legal heirs and successors of deceased Late Kandagatla Chakrapani against the defendants. The said case is stands posted to 07.02.2025 for the appearance in any one is interested in the above matter he/she may appear personally or through an Advocate before the Hon'ble Court on 07.02.2025 at 10.30 a.m. and submit their case.
Hence, this Notice.

// BY ORDER OF THE HON'BLE COURT //
DATE: 19-01-2025
RAPOLU VENU
ADVOCATE: CHOUTUPPAL

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ శ్రీ ముగ్గు వెంకటేశ్వర్లు తండ్రి యాదగిరి, వయస్సు 42 సంవత్సరాలు, నివాసము: ఖమ్మం గారు శ్రీ 1) సిరికొండ బాలరాజు తండ్రి రాములు, 2) పులుగం ప్రవీణ్ కుమార్ తండ్రి రాములు, 3) పులుగం గణేష్ తండ్రి రాములు,4) ఎదునూరి మల్లేశం తండ్రి పెంటయ్య అందరిగ్రామము అనాజిపురం,మండలం భువనగిరి ,జిల్లా యదాద్రి భువనగిరి మరియు డొంకెన లక్ష్మీనారాయణ నివాసం హైదరాబాద్ గార్ల యొక్క స్వార్జిత స్వంత పట్టాభూమి సర్వే నెంబర్ 353/అ/1, 353/అ/2, 353/అ/3, 353/అ/4, 353/అ/5, 353/అ/6 మొత్తం విస్తీర్ణం Ac. 2-07 Gts (రెండు ఎకరా ల ఏడు గంటల)వ్యవసాయ భూమి అనాజిపురం రెవెన్యూ గ్రామంలో గల దానిని వారి యొక్క కుటుంబ ఆర్థిక అవసరముల నిమిత్తమై అమ్మదలచగా మా క్లయింట్ కొనుగోలు చేయుటకు ఒప్పుకొని పెద్దలు నిర్ణయించిన ధర ప్రకారం ఒప్పుకొని, పెద్ద మొత్తంలో బయాన చెల్లించి విక్రయ ఒప్పంద పత్రం వ్రాసుకోవడం జరిగినది.కావున పైన తెలిపిన భూమిపై కాని విక్రయ ఒప్పంద పై కానీ ఎవరికైనను ఎలాంటి ఆక్షేపణలు, అభ్యంతరములు ఉన్నచో ఈ బహిరంగ ప్రకటన వెలువడిన వారం రోజుల లోపల తమ యొక్క అభ్యంతరములు, సంబంధిత దస్తావేజులతో ఈ క్రింది చిరునామ లో సంప్రదించగలరు. ఒకవేళ వారం రోజుల లోపున ఎలాంటి ఆక్షేపణలు రానిచో మా యొక్క క్లయింట్ ఎలాంటి ఆక్షేపణలు లేవని భావించి మిగతా విక్రయధనమును చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకొందురు. తదుపరి వచ్చిన ఆక్షేపణలు, అభ్యంతరములు చెల్లనేరవు.

ఇట్లు
Ch.నరేంద్ర ప్రసాద్
పాశం శ్రీధర్
న్యాయవాదులు భువనగిరి
సెల్: 9247121003
8919764796

శ్రీయుత గౌరవనీయులైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ::
మిర్యాలగూడ
O.S.No. 376 of 2024

మధ్యన :
పాతులోతు చందు @ ధీరావత్ చందు
వాది
మరియు
1.పాతులోతు సేవ
2.To whom so over it may concern
...ప్రతివాదులు
2.To whom so over it may concern

పైన తెలుపబడిన వాది అయిన పాతులోతు చందు @ ధీరావత్ చందు, తండ్రి : పాతులోతు మంగ్యా, వయస్సు : 26 సం.. వృత్తి : వ్యవసాయం, నివాసం : MK తండ, వీర్లపాలెం పోస్ట్, దామరచర్ల మండలం, నల్గొండ జిల్లా వారు తనను పాతులోతు మంగ్యా, తండ్రి : రాములు, నివాసం : MK తండ, వీర్లపాలెం పోస్ట్, దామరచర్ల మండలం, నల్గొండ జిల్లా వారు ది.10.06.2006 నాడు ధీరా వత్ సైదా మరియు ధీరావత్ కైక దంప తుల వద్ద నుండి దత్తత తీసుకొని యున్నార నియు మరియు అట్టి దత్తత తీసుకొన్న నాటి నుండి సదరు వాది అయినా పాతు లోతు చందు @ ధీరావత్ చందు గారు సదరు పాతులోతు మంగ్యా గారి కుమారు నిగా సమాజంలో గుర్తింపు పొందియున్నారనియు, కానీ పొరపాటున / తెలియని తనం వలన సదరు చందు గారి study certificates మరియు ఇతర గుర్తింపు పత్రములలో ధీరావత్ చందు, తండ్రి : సైదా గా నమోదు కాబడి యున్నం దు వలన తనను పాతులోతు మంగ్యా దత్తత కుమారుని గా గుర్తించి, తనను పాతులోతు మంగ్యా కుమారుని గా ప్రకటించి మరియు తన study certificates మరియు ఇతర గుర్తింపు పత్రము లను కూడా చెల్లుబాటు అయ్యే విధముగా తనను పాతులోతు చందు @ ధీరవత్ చందు గా గుర్తించి తగు ఆర్డర్ జారీ చేయవలసినదిగా పై కోర్టు వారి ముందు కేసు ఫైల్ చేసియున్నారు.

ఇట్టి విషయమై ఎవ్వరికైనను ఎటువంటి అభ్యంతరములు వున్న యెడల స్వయముగా కానీ, అధీకృత న్యాయవాది ద్వారా కానీ, ది. 29.01.2025 నాడు ఉ. 10.30 ని.ల లగాయతు పై కోర్టు వారి ముందు వారి అభ్యంతరములను తెలియజేసుకొనగలరు. ఎటువంటి అభ్యంతరములు రాని యెడల పై గౌరవ కోర్టు వారు చట్ట ప్రకారం తగు తీర్పును ఇవ్వగలరు.

" కోర్టు వారి అనుమతి తో "
ది. 20.01.2025
మిర్యాలగూడ

ఐ. మంజునాథ్
Advocate
H.NO.9-19/3, GANESH NAGAR, RLY. STN ROAD, MIRYALAGUDA -508207, NALGONDA DIST.
CELL NO. 8008688118

మాంటిసోరిస్కూల్‌లో ఇంటర్ స్కూల్ అన్యువల్ స్పోర్ట్స్ మీట్

నవతెలంగాణ-రాజపేట

మండల కేంద్రంలోని మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో సోమవారం ఇంటర్ స్కూల్ అన్యువల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాజపేట మండల విద్యాధికారి చందా రమేష్ పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అరుంధతి విద్యాలయాల వ్యవస్థాపకులు దశరథ గౌడ్ కౌసల్య, కీసర అరుంధతి విద్యాలయం ప్రిన్సిపాల్ ప్రసన్న, రాజపేట విశ్వభారత్ గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుహన్న, రాజపేట మాంటిస్సోరి స్కూల్ ప్రిన్సిపల్ లలితాదేవి పాల్గొన్నారు.

సాగునీటి జలాల కోసం రైతు జేఏసీ అర్ధనగ్న ప్రదర్శన

నవతెలంగాణ-రాజపేట

మండలానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రాజపేట మండల రైతు జేఏసీ ఆధ్వర్యంలో మరో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతు జేఏసీ రాజపేట మండల కన్వీనర్ ఎర్రగోకల జశ్వంత్ మాట్లాడారు.మూడో రోజు నిరసనగా అర్ధనగ్నంతో ఈ ప్రాంతానికి నీళ్లు రావాలని నిరసన నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో చిగుళ్ల బీరయ్య, చలమల్లపల్లి లక్ష్మణ్, నాగపురి పుల్లయ్య, పందిరాజు, మాజీ డైరెక్టర్ గుంటికృష్ణ, మాజీ జెడ్పీటీసీ రామకూరగోపాల్, రాష్ట్ర సర్పంచుల ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్‌రెడ్డి, నరసాపురం మాజీ సర్పంచి గోపిరెడ్డి, బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు సట్టు తిరుమలేష్ పాల్గొన్నారు.

ఇంట్లో పేలిన గ్యాస్ సిలిండర్

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో ఉన్న మెండే అండాలు ఇంట్లో ఆదివారం అర్ధరాత్రి గ్యాస్ సిలిండర్ పేలి ఇండ్ల కూలిపోవడంతో పాటు ఇంట్లో ఉన్న వస్తువులన్ని కాలిపోయాయి. ఇంట్లో లైట్ వేసి మూత్ర విసర్జన కోసమని బయటకు వెళ్లగా ఒక్కసారిగా సిలిండర్ పేలింది. దీంతో కూలి అని చేసి దాచుకున్న రూ.18 వేల నగదు, తులమున్నర బంగారం మంటల్లో కాలిపోయాయి. ఇండ్లు పూర్తిగా కాలిపోవడంతో నిరుపేద అయిన అండాలు కట్టుబట్టలతో వీధిన పడింది.ఈ ఘటనలో సుమారు రూ.3 లక్షల మేర ఆస్తినష్టం వాటిల్లిందని, ప్రభుత్వం స్పందించి తనను ఆదుకోవాలని వేడుకుంటుంది.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణకేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెరుకు సత్తయ్యగౌడ్ ఇటీవల మరణించారు. సోమవారం పట్టణకేంద్రంలోని రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్టు చైర్మెన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో సత్తయ్య కుటుంబానికి రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కార్యదర్శి ఎమ్ఏ. ఖయ్యుమ్, సందగల్ల సతీశ్‌గౌడ్, చెరుకు లింగస్వామిగౌడ్, నల్ల నర్సింహ, చెరుకు పాండుగౌడ్ పాల్గొన్నారు.

నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఉద్యమిద్దాం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

యువత నిరుద్యోగంతో కొట్టుమిట్టాడుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని పీవైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు. జనవరి 22న ఆలేరు ఏ.ఎన్.ఆర్. గార్డెన్స్‌లో జరిగే రెండు ప్రగతిశీల యువజన సంఘాల ఐక్యతా సభను యువతరం అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆలేరులోని సీపీఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ కార్యాలయంలో రెండు పి.వై. ఎల్. జిల్లా అధ్యక్షులు మారుజోడు సిద్దేశ్వర్, సాధుల శ్రీకాంత్ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎలగందుల సిద్దులు, శికిలం వెంకటేష్, సహాయ కార్యదర్శి వడ్లకొండ నాగరాజు నాయకులు పాకాల నరేష్, కె సాయిరాం, జి యాదగిరి,వి సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రాక

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఈనెల 21ఉదయం 9 గంటలకు ఆలేరు మండలకేంద్రంలోని మంతపురి గ్రామంలో గ్రామపంచాయతీ దగ్గర జరుగు ప్రజా పాలన గ్రామ సభకి, రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య హాజరుకానున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొండరాజు వెంకటేశ్వర్ రాజు సోమవారం తెలిపారు.ౕ రైతు భరోసా,ఇందిరమ్మ రైతు ఆత్మీయ భరోసా,రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా ప్రవేశపెట్టనున్నారు.నూతన దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని, వీటిపై అధికారుల సేకరణ ఉంటుందని,కాంగ్రెస్ సభ్యులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలన్నారు.

జీటీఏ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ప్రభుత్వ యాజమాన్య సంఘం 2025 నూతన సంవత్సర డైరీని కలెక్టర్ హనుమంతరావు, డీఈఓ సత్యనారాయణతో కలిసి కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జీటీఏ సంఘం అధ్యక్షులు పాశం కృష్ణమూర్తి, కార్యదర్శి గొట్టిముక్కల శ్రావణ్ కుమార్, సంఘం బాధ్యులు మీనాక్షి, ప్రతిభ, హిమబిందు, సైదులురెడ్డి, ఏఈఎస్ఎస్ఆర్. మూర్తి, సుదర్శన్‌రెడ్డి, సలీం, లింగయ్య, సుధాకర్, బుస రమేష్, వెంకటేశం పాల్గొన్నారు.

కొండ శంకరయ్య మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

కట్టంగూర్ మాజీ ఎంపీపీ కొండ లింగస్వామిగౌడ్ తండ్రి కొండ శంకరయ్య అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన వెంట కట్టంగూరు మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది సుక్కయ్యగౌడ్, జిల్లా కార్యదర్శి మాద లింగస్వామి గౌడ్, మాజీ ఎంపీటీసీ చింత వెంకట్ నర్సు ఉన్నారు.

నేటి నుండి ప్రతి గ్రామంలోనూ సంక్షేమపథకాలపై గ్రామసభలు

నవతెలంగాణ-రామన్నపేట

అర్హులైన పేదవాని కుటుంబానికి లబ్ది చేకూరాలని లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల గుర్తింపు కోసం ఈనెల 21 నుండి మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారని భూక్యా యాకూబ్‌నాయక్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 21న ఇస్కిళ్ల, పల్లివాడ, బోగారం, నిర్నెముల, లక్ష్మాపురం, బాచుపల్లి22న జనంపల్లి, నిదాన్‌పల్లి, ఉత్తటూరు, సూరారం, కొత్తగూడెం, శోభనాద్రిపురం,23న కక్కిరేణి, మునిపంపుల, సర్నెనిగూడెం, బి.తుర్కపల్లి, సిరిపురం, కొమ్మాయిగూడెం,24న తుమ్మలగూడెం, రామన్నపేట, ఎన్నారం, కుంకుడుపాముల, దుబ్బాక, వెల్లంకి గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రత్యేక గ్రామసభలు ఉంటాయన్నారు. గ్రామస్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని, గ్రామ ప్రజలు తప్పకుండా గ్రామ సభలలో పాల్గొనాలని కోరారు.

హుజూర్‌నగర్ : మండల పరిధిలోని గ్రామాలలో ఈనెల 21 నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తాహసీల్దార్ నాగార్జున రెడ్డి తెలియజేశారు. 21వ తేదీన మండల పరిధిలోని అమరవరం వేపలసింగారం గ్రామాలలో గ్రామ సభలు నిర్వహిస్తారని,22వ తేదీన లింగగిరి, అంజలీపురం, బూరుగడ్డ గ్రామాలలో, 23వ తేదీ గోపాలపురం, సీతారాంపురం, శ్రీనివాసపురం, కరక్కాయలగూడెం గ్రామాలలో, 24వ తేదీ మర్రిగూడెం, లక్కవరం గ్రామాలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ గ్రామ సభలకు ఆయా గ్రామాల కార్యదర్శులు చంటి, ప్రవీణ్, సోనార్, సైదులు, పద్మ, ఇందిరా, సుస్మిత, శ్రీకాంత్, గిరిజ, రేణుక, శ్రీకాంత్, డీటీ, సివిల్ సప్లై నాగేందర్, ఆర్ ఐ సత్యనారాయణ ఏఈఓ పర్వీన్ ఎంపీడీవో లావణ్య ఏఈ హౌసింగ్ శ్రీరామ్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు.

ఆత్మకూర్ ఎస్: మండల పరిధిలోని 30 గ్రామ పంచాయతీలలో ఈనెల 21 నుండి 24 వరకు నాలుగు రోజులపాటు గ్రామ సభలు నిర్వహిస్తామని ఎంపీడీఓ హసీం తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలులో భాగంగా గ్రామ సభలను జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

గ్రామసభల్లో ప్రత్యేక కౌంటర్‌లో దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-రాజపేట

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు పథకాల లబ్ధి కోసం దరఖాస్తు చేసుకోని వారు ఈనెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరిగే గ్రామసభలలో ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని రాజపేట మండల ప్రత్యేక అధికారి ఎన్నికల శ్యామ్‌సుందర్ కోరారు.సోమవారం రాజాపేట మండల పరిషత్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. గ్రామసభల టీం లీడర్లతో కలిసి వివరాలు చెప్పారు.ఈనెల 16వ, తేదీ నుండి మండలంలోని అన్ని గ్రామాలలో అధికారులు లబ్దిదారులను పారదర్శకంగా చేపట్టడం జరిగిందన్నారు. పరిశీలన చేసిన జాబితాను ఈ నెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో పరిశీలన చేసిన జాబితాతో గ్రామసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా పాలన ద్వారా వచ్చిన దరఖాస్తులు గతంలో పెండింగ్‌లో ఉన్న ప్రతి దరఖాస్తును పరిశీలిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దామోదర్, ఎంపీడీవో నాగవేణి, ఎంఈఓ చందా రమేష్, ఎంపీ ఓ ఆవుల కిషన్, ఏవో పద్మజ, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శాంతి నిర్మల, ఇతర అధికారులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేసిన చిన్ననాటి మిత్రులు

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని తుమ్మలగూడెం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న 1988-89 బ్యాచ్ కు చెందిన సహ విద్యార్థి, చిన్ననాటి మిత్రుడు పాక స్వామి ఇటీవల మృతి చెందడంతో సహ విద్యార్థులు ఆయన ఇంటికి వెళ్లి స్వామి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సహ విద్యార్థులు కొమ్మగోని బుచ్చి దాస్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, జనార్దన్, నాగరాజు, రాస సంభోగు బాలస్వామి, బోదాసు నరసింహ, సిహెచ్ స్వామి, సిహెచ్ వెంకటేశం, వెలకుర్తి జానాచారి, కొండం లింగారెడ్డి, ఎర్రం శ్రీశైలం, చింతకింది వెంకటేష్ గౌడ్, బాల మల్లేష్, గొర్ల సత్యనారాయణ, భోగి రమేష్, సత్యనారాయణ, మహేష్, రవీందర్, మల్లం నరసింహ గౌడ్, బొంబాయి వెలకుర్తి అనంత చారి, రవ్వ పాండు, లోతుకుంట కృష్ణ, వేముల నరసింహ, నల్ల మంజుల, దుద్యాల మంజుల, అంబాల సునీత గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు దీక్ష నిరాకరణతో ప్రభుత్వ డొల్లతనం బయటపడింది

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నల్లగొండ, యాదాద్రి జిల్లా కేంద్రాలలో బీఆర్ఎస్ తలపెట్టిన రైతు దీక్ష, మహాధర్నాకు అనుమతి నిరాకరణతో ప్రభుత్వ డొల్లతనం బయట పడిందని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ వేసిందన్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండ గట్టేందుకు మంగళవారం నల్లగొండలో జరిగే బీఆర్ఎస్ రైతు మహాధర్నా కార్యక్రమానికి పోలీస్ అధికారులు పర్మిషన్ ఇవ్వకపోవడంతో, బీఆర్ఎస్ నాయకులు కోర్టును ఆశ్రయించి లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా, ఈనెల 21 నుండి 24వ తేదీ వరకు ప్రభుత్వ గ్రామసభలు, 26న రిపబ్లిక్ డే ఉన్నందున పోలీసు బందోబస్తు ఇవ్వడానికి ఇబ్బందిఉందని పేర్కొందన్నారు. జీపీ (హోం) హైకోర్టును కోరగా, 27వ తేదికి విచారణ కి హైకోర్టు వాయిదా వేసిందన్నారు.

అంజయ్య కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-అడ్డగూడూరు



మండలపరిధిలోని చిర్రగూడూరు గ్రామానికి చెందిన గ్రామ కారోబార్ పులి మామిడి అంజయ్య మృతి చెందిన విషయం తెలుసుకుని వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని వారికి మనోధైర్యాన్నిచ్చి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి రూ. 5000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రేఖ ఫౌండేషన్ చైర్మెన్ రేఖ బోయినపల్లి ఫౌండేషన్‌సభ్యులు, పోరెల్ల విప్లవకుమార్, వారి కుటుంబసభ్యులు పులిమామిడి రంజిత్, పోరెల్ల లక్ష్మయ్య పాల్గొన్నారు.

లంబాడీహక్కుల పోరాట సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భువనగిరి

లంబాడ హక్కుల పోరాట సమితి యాదాద్రి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండరును సోమవారం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి రాజేష్‌నాయక్ పాల్గొంటూ ఈరోజు భారతదేశంలో 16 కోట్ల మంది మాట్లాడే గోరుబోలిని రాజ్యాంగం ఎనిమిదో షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజానాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాములునాయక్, పట్టణ అధ్యక్షుడు మోహన్ నాయక్, ఉద్యోగాల సంఘం జిల్లా నాయకులు నర్సింహ నాయక్, జిల్లా నాయకులు, దేవేందర్‌నాయక్, హచ్చునాయక్, నాగేశ్వర్‌నాయక్ పాల్గొన్నారు.

పీఓడబ్ల్యూ సంఘాల విలీన సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ)తెలంగాణ రాష్ట్రంలో రెండు నిర్మాణాలు కలిగి ఉండగా, మహిళా ఐక్యతకు,మహిళా ఉద్యమానికి నష్టకరమని భావించి ఒకే సంఘంగా ఏర్పడాలనే ఆలోచనలో భాగంగా జనవరి 24న మంచిర్యాల జిల్లా కేంద్రంలో విలీన సభను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సభను విజయవంతం చేయాలని పీఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్.సీత మహిళలను కోరారు. జనవరి 20 న ఆలేరులో మంచిర్యాల విలీన సభ గోడ ప్రతులను సోమవారం ఆవిష్కరించారు. సమావేశానికి జిల్లా అధ్యక్షులు కొంగరి ప్రమీల అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తమ్మడి మాధవి,గద్దం పద్మ, బేజాడి వినోద, కొమ్మిడి లత,పాకాల సరిత తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీకి అడ్డా

- 11 సీట్లు, కాంగ్రెస్ పార్టీ గెలిచిన ఘనత నల్లగొండ గడ్డది
- రోడ్డు భవనాలు సినిమా ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీకి అడ్డా అని, మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 12 కు 11 స్థానాలు గెలిచిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని ఒక్క రెండు రోజులు నేను సూర్యాపేట నియోజకవర్గంలో ప్రచారం చేస్తే ఆ సీటు కూడా మాదే వచ్చేది అని రోడ్డు భవనాలు సినీ ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. సోమవారం నల్లగొండ జిల్లా తిప్పర్తిలో పీఏసీఎస్ గోడౌన్ డీసీసీబీ నూతన భవనాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమయాభావం వల్ల అక్కడ ప్రచారం చేయలేకపోయాం లేకపోతే అక్కడ ఉన్న మూడు ఫీట్ల ఎమ్మెల్యేకు గెలుపు దక్కేది కాదు. రైతులకు ఏమి ఒరిగిపెట్టారని నల్లగొండలో ధర్నా చేసేందుకు కేటీఆర్ దరఖాస్తు పెట్టుకున్నారని విమర్శించారు. నల్లగొండ జిల్లాలో 11 స్థానాలలో 50 వేలకు తగ్గకుండా మెజార్టీ వచ్చిందని. ప్రజలు కంచర్ల భూపాల్ రెడ్డి ని ఓడగొట్టిన ఇంకా బుద్ధి రాలేదని పేర్కొన్నారు. వాళ్ల అన్న ఎంపీగా పోటీ చేస్తే ఎన్ని ఓట్లు వచ్చాయో ప్రజలందరికీ తెలుసు అని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు కేటీఆర్ నల్లగొండలో హబ్ ప్రారంభించారు. అది ఇంతవరకు తెరుచుకోలేదు. అది బారుగా మారిందని అన్నారు.

గామ సభలను సద్వినియోగం చసుకోవాలి

నవతెలంగాణ-కేతేపల్లి



ఈనెల 26వ తేదీ నుండి ప్రారంభించనున్న వివిధ ప్రభుత్వ పథకాల అమలుకు నేటి నుండి ఈనెల 24 వరకు మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహించనున్న గ్రామసభలను ప్రజలు సద్వినియం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి జై హరీష్ చెప్పారు. సోమవారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకాల అమలులో భాగంగా అర్హులను గుర్తించుటకు 16వ నుండి క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే చేశారన్నారు. నేటి నుండి 24 వ తేది వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల వివరాలను గ్రామ ప్రజల ముందు ఉంచుటకు నిర్ణంచటం జరుగుతుందని చెప్పారు. ఈనెల 21న ఇప్పలగూడెం భీమారం బండపాలెం కేతపల్లి గ్రామాలలో, 22న కొర్లపాడు కొప్పోలు కొండకింది గూడెం కాసునగోడు గ్రామాలలో, 23న బొప్పారం చెరుకుపల్లి ఇంపాముల కొత్తపేట గ్రామాలలో, 24న గుడివాడ తుంగతుర్తి చీకటి గూడెం ఉప్పలపాడు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించనున్నామని చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీడీవో బి. శ్రీనివాస రావు, తహసీల్దార్ అండ్ మధుసూదన్ రెడ్డి మండల వ్యవసాయ అధికారి బి పురుషోత్తం అందరూ పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ శాఖ అధ్యక్షున్ని పరామర్శించిన నోముల భగత్

నవతెలంగాణ-పెద్దవూర



పెద్దవూర మండలం పోతునూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ముత్యాల యాదగిరి ఇటీవల ప్రమాదవ శాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు.సోమవారం నగార్జున సాగర్ మాజీ శాసన సభ్యులు నోముల భగత్ కుమార్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జాటావత్ రవి నాయక్, పింద్యాల కొండల్ రావు, పాక్స్ మాజీ డైరెక్టర్ పొదిల్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ తరి వెంకటయ్య, ఉప సర్పంచ్ జనార్దన్ రావు,ఎస్టీ సెల్ అధ్యక్షులు రవి నాయక్, శ్రీకర్ నాయక్,లక్ష్మణ్ రావు,పెండ్యాల వెంకటేశ్వర రావు, చింతల అంజి,రెడ్డి యాదయ్య, పెండ్యాల వెంకటేశ్వర రావు, మద్దూరి శ్రీను, ఎలిజాల అంజి, ఈసం కొండల్, ముత్యాల రాజు, తరి నాగరాజు పాల్గొన్నారు.

మాజీ వీఓఏ మండల అధ్యక్షులు బాలకృష్ణకు సన్మానం

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



ఐకేపీ వీఓఏల మండల అధ్యక్ష పదవీకాలం ముగియడంతో మండలంలోని ఐకేపీ విఓఏలు,ప్రస్తుతం ఎన్నికైన మండల కమిటీ కలిసి మాజీ వీఓఏ మండల అధ్యక్షుడు రమావత్ బాలకృష్ణను మంగళవారం సన్మానించారు. ఈసందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ ఐకెపి విఓఏల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడుతూ నిత్యం అందుబాటులో ఉంటూ సమిష్టిగా కృషి కి సిద్ధంగా ఉండాలని నూతన కమిటీ కి సూచన చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలుఉయ్యాల అజిత, ఉపాధ్యక్షుడుగా ఆంగోత్ రూప్లా ,ప్రధాన కార్యదర్శిగా జటావత్ నాగేశ్వరరావు, కోశాధికారిగా రమావత్ కరుణ, సహాయ కార్యదర్శి వంగూరి జ్యోతి, నేఖ్య, మౌనిక,గిరి, కృష్ణ, శర్మన్, కరుణ, ధనమ్మ ఈశ్వరమ్మ, కోటేశ్వరి, కోటమ్మ, అంజలి, శ్రీలక్ష్మి సైదులు, వెంకన్న, ప్రభావతి, సుహాసిని, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

మాస్టిన్ కుల హక్కుల కోసం పోరాటం

నవతెలంగాణ-కోదాడటౌన్

మాస్టిన్ కుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నామని, వెనుకబడిన మా కులాన్ని ప్రభుత్వం గుర్తించి అన్ని హక్కులను కల్పించాలని మాస్తిన్ కుల రాష్ట్ర అధ్యక్షులు నాగిళ్ల నర్సయ్య డిమాండ్ చేశారు. ఇటికల మధు అధ్యక్షతన మంగళవారం కోదాడ పట్టణంలోని సాలార్జంగ్‌పేటలో కోదాడ మండల మాస్టన్ కులనూతన కమిటీని ఏర్పాటు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వెనుకబడిన మా కులం హక్కులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు.కనీసం కులధ్రువీకరణ పత్రం కూడా మండలకేంద్రంలోని తహసీల్దార్ ద్వారా కాకుండా ఆర్డీఓ ద్వారా ఇవ్వడం సమంజసం కాదన్నారు. కొంతకాలంగా హక్కుల కోసం పోరాడుతున్నామని ,అదే ధోరణిని ప్రదర్శించేందుకు పూర్తిస్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కమిటీల ఏర్పాటు ముగిసిన అనంతరం ఈనెల 25వ తారీఖున కరీంనగర్లో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నామని ఈ బహిరంగ సభ ద్వారా మా సత్తా ఏంటో చూపిస్తామన్నారు.అనంతరం నూతనంగా ఏర్పాటైన



మండల కమిటీ అధ్యక్షులు నాగేల్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు దర్శనం వెంకటేశ్వర్లు, కోశాధికారి నాగిళ్ల దానేలు, ప్రధాన కార్యదర్శి ఇటికాల అబ్రహం, కార్యదర్శి సులోమన్‌ను అభినందించారు ఈ కార్యక్రమంలో ఇటుకల నాగరాజు, నాగిల్లి గోపి, నాగిల్లి చిరంజీవి, ఇటుకల రవి, రాముడు, ఎంకన్న, చిన్నోడు, తదితరులు పాల్గొన్నారు

హెచ్‌ఎం రాములుపై దాడి పట్ల నిరసన



నవతెలంగాణ-రామన్నపేట

రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న కొందరు వ్యక్తులు దాడి చేయడానికి నిరసిస్తూ సోమవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో మండలంలోని జనంపల్లి, మునిపంపుల, పాఠశాలల్లోని ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శులు దొడ్డి స్వామి, కంచి రవికుమార్, మండల అధ్యక్షులు బాసరాజు యాదగిరి మాట్లాడుతూ విధులకు ఆటంకం కలిగించిన అరాచక మూకపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.పాఠశాలల్లో అరాచకశక్తుల జోక్యంపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మండలంలోని వివిధ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు వారి వారి పాఠశాలలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా బాధ్యులు ప్రధానోపాధ్యాయులు విజయమాధవి, సిలివేరు అనిల్‌కుమార్,మంకాల కుమారస్వామి, త్రివేణి ప్రసాద్, లలిత, నీలం శేఖర్, మట్టారెడ్డి, జగదీశ్వరాచారి, జహంగీర్, రవీందర్, కట్ట కృష్ణ, రేవతి, మంజుల, మనోహర్, ఆనందరావు, నరసింహ, భాస్కరాచారి, శంకర్, జాన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీశైలం, గణేష్,అమరయ్య పాల్గొన్నారు.

రాజకీయ లబ్బికోసమే బీఆర్ఎస్ ధర్నాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

రాజకీయ లబ్ధి కోసమే బిఆర్ఎస్ ధర్నాలను చేస్తున్నారని, గ్రామాలలో వ్యక్తిగత స్వలాభం కోసమే కాంగ్రెస్ పార్టీని బదనం చేస్తూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు పేదలకు దరి చేరవు అంటూ దుష్ప్రచారాలు చేస్తే సహించేది లేదని బొర్రాయిపాలెం అన్నారం కాంగ్రెస్ నాయకులు అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని,అప్పుడు ధర్నాలు కూడా ముందుకు రాని అప్పటి నాయకులు ఊసరవెల్లిలా పార్టీలు మారుతూ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇస్తుంటే గ్రామాలలో బీఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారాలు చేయడం సహించేది లేదని హెచ్చరించారు. ఈనెల 21 నుండి గ్రామసభలు నిర్వహిస్తున్నా మని ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన వారందరూ గ్రామ పంచాయతీ,ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బిక్షపతి, మాజీ సర్పంచ్ బ్రహ్మయ్య,సైదాచారి, కందుల మధుసూదన్ రెడ్డి, మాజీ హై స్కూల్ చైర్మన్ వీరయ్య, జానకిరెడ్డి, భార్గవ్, మధు, ఆంజనేయులు, సురేష్, వీరశేఖర్, కిలారి సురేష్, సతీష్, రామచంద్రు, వెంకటయ్య, సైదయ్య,శ్రీనివాస్ రెడ్డి, బుచ్చయ్య, మధు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు అడ్డంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

రోడ్డుకు అడ్డంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ను తొలగించాలని సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి కోరారు. సోమవారం ఆ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద నిరసన తెలిపారు. అనంతరం ట్రాన్స్కో ఏడీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని నల్గొండ రోడ్డులో వెంకటేశ్వర టాకీస్ వరద కాలువ వద్ద రోడ్డుకు అడ్డంగా ట్రాన్స్ఫార్మర్



ఉందని తెలిపారు ఈ ట్రాన్స్ఫార్మర్ కు ఆనుకొని రెండు విద్యుత్ స్తంభాలు ఉన్నాయని దీనివలన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని చెప్పారు. తక్షణమే ట్రాన్స్ఫార్మర్ ను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి స్థానిక నాయకులు మోతే వజీర్, బంటు రామారావు, అంజమ్మ, దుర్గమ్మ, బేబీ, చంద్రకళ, పాండు, అంజయ్య ఉన్నారు.

. పశువుల రామ్మూర్తి పై చర్య తీసుకోవాలని ఫిర్యాదు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను కొట్టి చంపాలని దేశం నుండి వెలివేయాలని అగౌరవంగా మాట్లాడిన పశువుల రామ్మూర్తిపై వెంటనే కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు చింతిర్యాల నాగయ్య, మంద నాగరాజులు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మాదిగల హక్కుల కోసం పోరాడుతున్న నాయకున్ని అవమానపరచడం దుర్మార్గమన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా రామ్మూర్తిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చలకూరి ప్రసాద్, మాజీ జెడ్పీటీసీ గళ్ళ వెంకటేశ్వర్లు, మీసాల శరత్, మంద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

